C.L. Chari
Telugu Reader

Regd No. H. 634 | Andhra Janatha | Hyderabad | 4 పేజీలు 7 నయాపైసలు

ఆరోగ్యమే మహాభాగ్యము

మీరు ఇంత బలహీనతతో బాధపడనేలా? సౌఖ్యముగా, ఆనందముగా, ఉత్సాహముగా, శాంతివంతముగా నుండి, ఆనందమయ జీవితమును పొంద దలంచినచో, ఫల, పుష్ప రసములతోను, మూలికాసారములతోను తయారైన 'నెర్విటాల్' ఒక సీసాను వాడండి. సీసా ఖరీదు రు 5-75 మాత్రమే. నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి నొంది వున్నది.

ఇండియన్ మెడిసిన్ హౌస్
బాక్స్ 818 విజయవాడ-2

ఆంధ్రజనత

200058

సంపాదకుడు: తె. యస్. సుబ్రహ్మణ్యం

హైదరాబాద్ గ్రామ పంచాయతీ ఎలక్షన్ చట్టము, రూల్సు

సంపాదకులు: ఇ. యల్. జనార్దనరావుగారు,
రిటైర్డు సహాయ కార్యదర్శి, ఆరోగ్యం స్థానిక స్వపాలనాశాఖ, ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ చట్టము, రూల్సు, అభ్యర్థులకు సూచనలు, ఓటువేయు విధానము మున్నగు సర్వ విషయములను తెలిపే గ్రంథము.

వెల: 1-25 న.పై. ప్రతులకు,
జయభారత్ బుక్ డిపో
ఆర్యసమాజ మందిరము, సుల్తాన్ బజారు, హైదరాబాద్

సంపుటి 4 | హైదరాబాద్, శనివారం 21-3-1959 | సంచిక 252

టిబెట్ రాజధాని లాసాలో కమ్యూనిస్టు వ్యతిరేక తిరుగుబాటు

భారత రాయబార కార్యాలయ సమీపంలో పోరాటం

న్యూఢిల్లీ, మార్చి 20

టిబెట్ రాజధాని లాసా నగరంలో భారత రాయబారి కార్యాలయానికి అతి సమీపంగా పోరాటం జరుగుతున్నట్టు నేటి సాయంత్రం ఇక్కడకు చేరిన సమాచారం వల్ల తెలుస్తున్నదని విదేశాంగ వ్యవహార శాఖ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

లాసా నగరంలోనూ, తత్పరిసర ప్రాంతాల్లోనూ గత కొద్దిరోజులుగా ఉద్రిక్తత ప్రబలినదని నేటి సాయంత్రం న్యూఢిల్లీ నగరంలో అధికారవర్గాల వారు తెలియజేశారు. ఒకవేళ ఏ క్షణంలోనైనా శీఘ్ర పరిణామాలు సంభవిస్తే ఆశ్చర్యపడ నవసరంలేదని కూడా వారు అన్నారు. టిబెట్ రాజధానిలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నదనే వదంతి పై అధికారికంగా విచారణ జరపటంవల్ల ప్రభుత్వ వర్గాలకు ఈ విషయం తెలిసినది.

కమ్యూనిస్టు పరిపాలనకు వ్యతిరేకంగా టిబెటన్ ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని నిన్న కాలింపాంగ్ నుంచి వార్తలువచ్చాయి. పరిస్థితి దాదాపు క్లిష్టంగా నేకన్నట్టు పై వార్తలు తెలియజేశాయి. అయితే నిన్నటికి పరిస్థితి అంత ప్రమాదంగా లేదనీ, ప్రదర్శనలన్నీ ప్రశాంతంగానే జరుగుతున్నాయనీ కాలింపాంగ్ వార్తలు తెలియజేశాయి.

హైదరాబాద్, మార్చి 20

గద్వాల తాలూకా రంగాపురం గ్రామం వద్ద కృష్ణానదిపై వంతెనకు కేరళ ముఖ్యమంత్రి శ్రీ బూర్గులరామకృష్ణారావుగారు వచ్చే నెల 6 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు. సభకుముఖ్యమంత్రి అధ్యక్షత వహిస్తారు.

ప్రాముఖ్యత 'బుజ్జకా'... 'బొజ్జ' కా?

న్యూఢిల్లీ మార్చి 20

అతి ప్రముఖవ్యక్తిని గురించి ప్రస్తావించేటప్పుడు మామూలుగా ఆంగ్లపరిభాషలో వి. ఐ. పి. (వెరీ ఇంపార్టెంట్ పర్సన్) అనటం పరిపాటి. అటువంటి వి. ఐ. పి. లకు మాత్రమే విందులు చేయటానికి భారత ప్రతికా విలేఖరులక్లబ్ ఇటీవల నిర్ణయించుకున్నది. ఆ క్లబ్ సభ్యుల దృష్టిలోపడ్డ మొట్టమొదటి వి. ఐ. పి. శ్రీ మొరార్జీ దేశాయ్.

వి. ఐ. పి. అయిన శ్రీ దేశాయ్ గౌరవార్థం నిన్న రాత్రి ఇక్కడ ఒకవిందు జరిగింది. ఆ విందులో ప్రసంగిస్తూ శ్రీ దేశాయ్ "వి. ఐ. పి (అతి ప్రముఖవ్యక్తి) అనేమాట నేను ఎన్నడూ వినలేదు. ఆ ప్రాముఖ్యత" బుజ్జకు సంబంధించి కాదేమో అని "బొజ్జ"కు సంబంధించిదే అయి ఉంటుందని నేను అతి సాధారణంగా అభిప్రాయపడుతూ ఉంటాను" అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

ఈనెల 29 వ తేదీన

హైదరాబాద్, మార్చి 20

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఈనెల 29 వ తేదీన సమావేశమౌతుంది. వచ్చే నెల చివరివారం ఖమ్మంమెట్టులో జరుగనున్న పార్టీ రాజకీయ సమావేశంలో ప్రతిపాదించబడే తీర్మానాలను ఈ సమావేశంలో రూపొందిస్తారు.

ఆంధ్ర సిమెంటు కంపెనీలో సమ్మె

13000 మంది కార్మికులు పని నిలిపివేత

విజయవాడ, మార్చి 20

రిట్రెంచ్ చేయబడిన 310 మంది కార్మికులను యజమానులు తిరిగి పనిలోకి తీసుకోవాలన్న కారణం పై ఆంధ్ర సిమెంటు ఫ్యాక్టరీలోని 13000 మంది కార్మికులు నేడు సమ్మె చేశారు.

ఫ్యాక్టరీ మామూలుగా రోజుకు 600 టన్నుల సిమ్మెంటును ఉత్పత్తి చేస్తున్నది. విజయవాడలో ఫ్యాక్టరీ వద్ద పనిచేస్తున్న వెయ్యి మంది కార్మికులు నిన్న అర్ధరాత్రి దాటిన తర్వాత సమ్మె ప్రారంభించటంతో ఇక్కడికి 50 మైళ్ళ దూరంలో (కృష్ణాపట్టణం వద్ద) నడిచే మైన్స్‌లో పనిచేస్తున్న మిగతా కార్మికులు కూడా నేటి ఉదయం సంఘీభావ సమ్మెకు పూనుకొన్నారు. సిమ్మెంటు అమ్మకాలు పడిపోయినందున కాణాపై కంపెనీ గత వారం రోజులోనే 816 మంది కార్మికులను రిట్రెంచ్ చేసినది.

కార్మికుల ప్రతినిధి ఒకరు యూనియన్‌తో సంప్రదించకుండానే యజమానులు రిట్రెంచ్‌మెంట్ పూనుకొన్నారనీ, రిట్రెంచ్ కాబడిన కార్మికులలో అరేళ్ళ సర్వీసుపూర్తిచేసిన వారుకూడా ఉన్నారనీ అన్నాడు. రిట్రెంచ్‌మెంటు నోటీసులు ఎద్దు కాబడి వారు సమ్మె సాగించబడుతుందని కూడా అతడు అన్నాడు. గ్రాట్యుయిటీ, జీతపు సెలవు దినాలకు సంబంధించి రావలసిన బకాయిలు మొదలైన ఇతర కోరికలు కూడా చెల్లించబడాలని అతడు అన్నాడు.

సమ్మె సందర్భంగా కంపెనీ యజమానులు నేడు ఒక ప్రకటనలో 1958 జనవరి నుంచి సిమ్మెంటు అమ్మకాలు పడిపోయి గత కొద్ది నెలలుగా పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారయిందని అన్నారు. రోజువారీ ఉత్పత్తి నూటికి 50 వంతులు తగ్గించి వేయబడినదనికూడా వారు అన్నారు. పరిస్థితి ఇప్పట్లో మెరుగయే సూచనలులేకపోవటంవల్ల రిట్రెంచ్‌మెంట్ తప్పనిసరి అయిందని వివరించారు.

పంజాబ్‌లో కిసాన్ సభ ఆందోళన విరమణ

చండీఘర్, మార్చి 20

అభివృద్ధి పన్ను విధింపుకు వ్యతిరేకంగా గత ఆరు వారాల నుంచి పంజాబ్ కిసాన్ సభ సాగిస్తున్న ఆందోళన నేడు విరమించబడినది.

అఖిల భారత కిసాన్ సభ కార్యదర్శి శ్రీ ప్రసాదరావు ఈ విషయాన్ని నేడు విలేఖరులకు తెలియజేశారు. సభ రాష్ట్ర శాఖ ఈ విషయాన్ని అధికారికంగా త్వరలోనే ప్రకటించగలదని ఆయన తెలియజేశారు.

బెర్లిన్ సమస్య పరిష్కారంలో ఐక్యరాజ్య సమితి జోక్యం

కెనడా ప్రధాని సూచన

ఒట్టావా, మార్చి 20

బెర్లిన్ సమస్యను పరిష్కరించటంలో ఐక్యరాజ్య సమితి కొంత ప్రధానమైన పాత్ర నిర్వహించ వచ్చునని విశ్వసిస్తున్నానని కెనడా ప్రధాని డిఫెన్‌బేకర్ నిన్నరాత్రి ఇక్కడ హౌస్ సభలో బ్రిటిష్ ప్రధానితో జరిపిన సంభాషణలను గూర్చి ఒక ప్రకటన చేస్తున్న సమయంలో వెల్లడించారు. ఈ విషయాన్ని ఇంకా శ్రద్ధగా పరిశీలించటం అవసరం అని కూడా ఆయన అన్నారు.

ఖమ్మంమెట్టులో రాజకీయ సమావేశం

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభించగలరట

హైదరాబాదు, మార్చి 20

ఏప్రిల్ 25, 26 తేదీలలో ఖమ్మంమెట్టులో జరుగనున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రథమ రాజకీయ సమావేశాన్ని ప్రారంభించటానికి కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ అంగీకరించినట్టు ఎ.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డిగారు నేడు వెల్లడిచేశారు.

పై సమావేశం ఎ. పి. సి. సి. అధ్వర్యాన ఏర్పాటు చేయబడుతున్నది.

ఖమ్మం సమావేశానికి కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు అధ్యక్షత వహిస్తారని మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ పతాకారోహణం జరుపుతారని శ్రీ రంగారెడ్డి గారు తెలుపుతున్నారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, తాలూకా, నగర మండల, కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు, రాష్ట్ర శాసన సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పై సమావేశానికి ప్రతినిధులుగా ఉంటారని కూడా శ్రీ రంగారెడ్డిగారు తెలుపుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం ప్రభుత్వం సాధించిన విజయాలను గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పై సమావేశంలో సమీక్షిస్తారని భావింపబడుతున్నది.

ఆహార ధాన్యాల ధరల నిర్ణయం

లోక్‌సభలో అనధికార బిల్లు

న్యూఢిల్లీ, మార్చి 20

ఆహార ధాన్యాల ధరలను నిర్ణయించాలని నేడు లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జె. సిన్హా ఒక బిల్లును ప్రతిపాదించారు. ధరలను ముందుగానే నిర్ణయించి పక్షులో రైతుకు నష్టవాటిల్లగలదనీ, ప్రభుత్వ పరంగా ధాన్యాం జరుగనున్న పరిస్థితిదృష్ట్యా ఇటువంటి ముఖ్యమనీ ఆయన బిల్లు లక్ష్యాలలో పేర్కొన్నారు.

డిలర్లు నిర్బంధంగా సరకు ధరలను ముందుగా ప్రకటించాలని మరొక ప్రైవేట్ బిల్లుకూడా ప్రతిపాదించబడినది.

కట్నం కోసం ఆరు పెళ్ళిళ్లు!

బొంబాయి, మార్చి 20

కట్నం కోసం కన్నెలను కట్టుకోవటం, కట్నం చేతులో పడగానే ఆ కన్నెలను కాలితో తన్ని వేయటం ఒక అబ్బాయి గారికి అలవాటయింది. ఆ విధంగా అతను ఆరు పెళ్ళిళ్లు చేసుకున్నాడట; అరుగురు అమ్మాయిలను అన్యాయం చేశాడట.

ఒక పెద్ద ప్రభుత్వోద్యోగిగా నటించి, సంపన్న కుటుంబాలకు చెందిన పిల్లలతో సంబంధాలు కలుపుకుని, కట్నం ఇస్తామన్న కన్యాదాతల పిల్లల మెళ్ళలో మూడు ముళ్ళువేసి ఆ అబ్బాయి తన వ్యాపారాన్ని అద్భుతంగా సాగిస్తుంటున్నాడట.

ఆ కొత్తరకం పెళ్లి కొడుకు కోరే కట్నం సాధారణంగా రు. 10, 20 వేల మధ్య ఉంటుంది.

పాపం పండంది కాబోలు; నిన్న అతను బొంబాయి పోలీసుల బుట్టలో పడ్డాడు. అవుతుందనుకున్న ఆరో పెళ్ళి కాస్తా ఆగిపోయింది; కళ్యాణ మంటపంలో ఉండవలసిన వాడు ప్రస్తుతం కారాగారంలో ఉన్నాడు.

వంశధార ప్రాజెక్టుపై ఆంధ్ర, ఒరిస్సా విభేదాలు

ఉన్నతస్థాయి చర్చలు జరగాలని శ్రీ హరేకృష్ణ మెహతాబుకు రాష్ట్ర ప్రభుత్వ సూచన

హైదరాబాద్, మార్చి 20

వంశధారా ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాల మధ్య విభేదాల పరిష్కారానికిగాను ప్రభుత్వ స్థాయిలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ సి. ఎమ్. త్రిపాఠి సూచించారు. ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఒరిస్సా ముఖ్యమంత్రికి సూచించినది.

ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు నేడు అసెంబ్లీలో ఈ విషయాన్ని వెల్లడించారు.

గోట్టావద్ద గాని, గుడారివద్ద గాని వంశధారపై ప్రాజెక్టు నిర్మించబడటం తథ్యమని శ్రీ నరసింగరావుగారు ఖండితంగా చెప్పారు. ఈ పథకాన్ని డాక్టర్ కె. ఎల్. రావుగారు ఆమోదించారని కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషన్ కూడా దాన్ని ఆమోదించినదనీ ఆయన అన్నారు.

గుడారివద్ద ప్రాజెక్టు నిర్మించబడినట్లయితే రాష్ట్రంలో 24 వేల ఎకరాల సారవంతమైన భూమి మునిగి పోగలదని ఒరిస్సా ప్రభుత్వం అభ్యంతరం తెలియజేసిన కారణంగా కేంద్ర ప్రభుత్వం దీన్ని మరొకచోట చేయలేదని ఆయన అన్నారు. ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇరిగేషన్ మంత్రులు ఇంజనీర్లు సమావేశమైనపుడు ఒరిస్సా ప్రభుత్వాన్ని ఒప్పించటం జరుగుందని, ప్రాజెక్టు నిర్మాణం త్వరలోనే ప్రారంభం కాగలదనీ ఆయన ఆశాభావం ప్రకటించారు.

ఇరిగేషన్ పద్దుపై చర్చకు సమాధానమిచ్చిన సందర్భంలో ఆయన పై విధంగా చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వానికి సభ్యులు సూచించిన ఇరిగేషన్ పథకాలన్నింటిని అమలు జరపటం సాధ్యం కాపటం లేదని ఆయన వివరించారు. అందుకాలు పోయిన్నంత మట్టుకు వివిధ ప్రాంతాలకు అవసరమైన సౌకర్యాలను కలుగజేయటానికి ప్రయత్నించగలమని ఆయన అన్నారు.

కడం ఆనకట్టను గడిపడిన సంఘటనపై విమర్శలను ప్రస్తావించి, గండి ప్రమాదాన్ని పరిశీలించిన సాంకేతిక నిపుణుడు శ్రీ తిరుమల అయ్యంగార్ ప్రమాదానికి నిర్మాణలోపాలు కారణం కాదన్న అభిప్రాయం వెలిబుచ్చారనీ, ఇతర కారణాలు పరిశీలించబడుతున్నాయనీ ఆయన అన్నారు.

దేవనూరు ప్రాజెక్టుకు పెక్కు కారణాలవల్ల రెండవ ప్రణాళికలో చేర్చలేదనీ, ప్రాజెక్టు నిర్మాణం వల్ల మెదక్ జిల్లాలో 32 వేల ఎకరాల సారవంతమైనభూమి మునిగిపోగలదన్న అభ్యంతరం కూడా ఒక కారణమనీ ఆయన చెప్పారు.

ఉస్మాన్‌సాగర్ మనీటినప్పయి

జంటనగరాల ప్రజల అవసరానికిగాను, ఉస్మాన్‌సాగర్‌కు సంగారెడ్డి నుంచి నీటిని సప్లయిచేయటానికి ఉద్దేశించబడిన ఒకపథకాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 1964 వ సంవత్సరంలోనే పూర్తి చేయాలనే సంకల్పంతో నిర్మాణ కార్యక్రమం త్వరితగతిని అమలు జరపబడుతోందని ఆయన వెల్లడించారు. ప్రాజెక్టును 1964లోగా పూర్తి చేయటానికిగాను రాష్ట్ర ప్రభుత్వం రెండవ ప్రణాళిక మూడవ సంవత్సరంలో 49 కోట్ల రూపాయలనుఖర్చు చేయవలసి ఉంటుందనీ, అందుకుగాను ప్రభుత్వం అన్నిప్రయత్నాలను చేస్తున్నదనీ ఆయన అన్నారు.

సోషలిస్టు లక్ష్య సాధనలో స్వార్థపరుల అవరోధాలు

అగ్నిప్రమాదంలో 100 గుడిసెలు దగ్ధం

హైదరాబాద్, మార్చి 20

రాజంపేట తాలూకాలోని ఉర్లగడ్డాయపాడు గ్రామంలో మార్చి 18 వ తేదీన సంభవించిన అగ్ని ప్రమాదంవల్ల సుమారు 100 గుడిసెలు కాలిపోయినాయనీ, సుమారు 50 కుటుంబాలకు చెందినవారు నిరాశ్రయులైనారని తెలుస్తున్నది.

పై అగ్నిప్రమాదంలో బాధితులైనవారికి సత్వర సహాయం అందచేయబడాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ పి. పార్థసారథిగారు నిన్నటి రోజున రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారికి విన్నవించుకున్నారు.

పై పరిస్థితిలో అవసరమైన చర్య తీసుకోవలసిందిగా శ్రీ వెంకటరావుగారు కడప కలెక్టర్ గారికి ఆదేశించినట్టు కూడా ఈ సందర్భంలో తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ హెచ్చరిక

ఆల్వార్, మార్చి 20

ప్రజాసామాన్యంయొక్క ఆర్థిక దాస్య విమోచనకు అవరోధంగా నిలబడే స్వప్రయోజనపరులు నిర్దాక్షిణ్యంగా ప్రక్కకు నెట్టివేయ బడతారని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఉద్ఘాటించారు.

సోషలిజం స్థాపనకు భారతదేశం శపథం చేసిందనీ, ఆ లక్ష్యం నిర్ధారించి తీరుతుందన్న దృఢ విశ్వాసం తమకు కలదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ జరిగినబ్రహ్మాండమైన బహిరంగ సభలో వెల్లడిచేశారు.

సహకార సేవా సంఘాలు, సహకార వ్యవసాయం భారత దేశంలోని గ్రామాలకు సోషలిజం స్వరూపాన్ని స్థూలంగా చూపగలుగుతాయని కూడా ప్రధాని నెహ్రూ అన్నారు.

పై విధంగా ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తున్నప్పుడు ప్రజలు అమితమైన ఆనందోత్సాహాలను ప్రదర్శించారు:

శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"ఎవరికైనా హాని చేయాలని నేను అనుకోవటం లేదు ఇతరులు చెమటోడ్చి పనిచేస్తుంటే, వారి కష్టఫలంతో కొద్దిమంది మహాభోగాలు అనుభవించటం ఇక జరగటానికి వీలులేదు అసంఖ్యాక ప్రజానీకం కోసం కొద్ది మందిని కష్టపెట్టవలసివస్తే, అది తప్పదు. కొద్ది మంది స్వార్థానికి హానిజరగకుండాతప్పించటం ఇక సాధ్యం కాదు గాంధీజీ ఈ విషయంలో ఏమన్నారో జ్ఞాపకం పెట్టుకోండి. ఎవరికైనా హాని లేగించాలని నా సంకల్పం కాదు అయితే ప్రజల హక్కులు భంగకరమైనదిగా కొద్ది మంది ప్రత్యేక హక్కులు నిలబడవస్తే దాన్ని చీపురు కట్టతో తుడిచివేస్తాను అని గాంధీజీ అన్నారు.

"ప్రజానీకం యొక్క దారిద్ర్యం అనే పూలి నుంచి ఎలాగైనా బైటపడాలి. ప్రజలు సమానంగా, తాముగా సహకార పద్ధతి ఇరుపుకోవాలి. కొద్ది మంది మహాధనవంతుల్లో కులటం, అశేష ప్రజానీకం పూరి గుడిసెల్లో తల దాచుకోవటం అనే పూర్వ పద్ధతి ఇకముందు కూడా కొనసాగే వీలులేదు."

సహకార సేద్యవిధానాన్ని ఆయన అమూలాగ్రంగా వివరించారు. సహకార సేద్యమంటే ఎవరూ భూమిని కాజేయరని ఆయన అన్నారు.

సహకార సేద్యాన్ని వ్యతిరేకిస్తున్నవారిని శ్రీ నెహ్రూ విమర్శించారు సహకార సేద్యాన్ని విమర్శిస్తున్న వారిలో పెక్కుమంది బొంబాయి, కలకత్తా వంటి మహానగరాల్లో ఉండేవారు కావటం విచిత్రంగా ఉంది. సహకార సేద్యం వల్ల వారికి పోయేదిగాని, వచ్చేదిగాని లేదు.

అలాగు సారు ఎందుకు దీన్ని వ్యతిరేకిస్తున్నారు? సహకార సేద్యం సోషలిస్టు లక్ష్యాల సాధనకు మార్గమని వారు భావిస్తారు. ఇదే వారి శ్రేయస్సుకు భంగకరమని వారి నమ్మకం అని ఆయన అన్నారు.

రాష్ట్రపతి వ్యవస్థను ఎలా మార్చగలిగారో అలాగే ఆర్థిక వ్యవస్థను కూడా పూర్తిగా మార్చివేయాలని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రధాని (శ్రీ నెహ్రూ) నేటి ఉదయమే ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయం వద్ద అపూర్వ ప్రజానీకం ఘనస్వాగతమిచ్చారు.

వరద నిరోధ పథకాల్లో ఒకటైన సోమశిల ప్రాజెక్టును ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

మంత్రి ప్రసంగానంతరం సభ దిమాండ్లను ఆమోదించినది.

శ్రీ హేమర్‌షెల్డ్ శ్రీనగర్ చేరిక

శ్రీనగర్, మార్చి 20

ఐక్యరాజ్య సమితి కార్యదర్శి శ్రీ హేమర్‌షెల్డ్ నేటి ఉదయం ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చారు.

శ్రీనగర్ జేరిన వెంటనే ఆయన ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్‌ను కలుసుకుని 15 నిమిషాల సేపు సంభాషణలు జరిపారు.

విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ హేమర్‌షెల్డ్ కాశ్మీర్ ప్రకృతి శోభనుప్రశంసించారు. అత్యద్భుత పర్వత దృశ్యాలు రమణీయంగా ఉన్నాయని ఆయన అన్నారు. శ్రీ హేమర్‌షెల్డ్ ఇక్కడ రెండు రోజులు ఉంటారు.

హైదరాబాదు, మార్చి 20

హోలీ పండుగనాడు హైదరాబాద్ నగర పౌరులేర్లలోపల అన్ని కసాయి కుటీరాలు, చిల్లర దుకాణాలు మూసివేయబడతాయి.

మరొక వేసవి విశ్రాంతి కేంద్రం

ఫర్హాబాద్‌ను అభివృద్ధి పరచటానికి ప్రభుత్వసంకల్పం

హైదరాబాద్, మార్చి 20

ఆంధ్రప్రదేశ్‌లో ఫర్హాబాద్ అనే చోట మరొక వేసవి విశ్రాంతి కేంద్రం నెలకొల్పబడనున్నట్టు తెలుస్తున్నది.

ఫర్హాబాద్ హైదరాబాద్ నగరానికి 100 మైళ్ళ దూరంలోఉన్నది.

ఫర్హాబాద్‌ముంచి ఆరోగ్యప్రదమైన ప్రదేశమని, పాతికేళ్ల క్రితం హైదరాబాదు ప్రభుత్వం పై అటవిక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రయత్నించిందని, కాని అక్కడికి వెళ్ళటం కష్టమని, అక్కడ మంచినీరు దొరకదని ఆలోచించినదని తెలుస్తున్నది.

పై ప్రదేశం శ్రీశైలానికి సమీపంలో ఉండటంవల్ల ఇటీవల ఇక్కడికాశాపోకల సౌకర్యం అభివృద్ధి చెందినదని, శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగానే మంచినీటి వసతి ఏర్పాటవుతుందని ఇప్పుడు భావింపబడుతున్నది.

పై పథకానికి సంబంధించిన ప్రతిపాదనలకు స్వరూపాన్ని ఇవ్వటానికి రాష్ట్ర పోకల మంత్రి శ్రీ ఎం. నరసింగరావుగారు వచ్చేవారం ఆ ప్రాంతానికి వెళుతున్నారు.

ఫర్హాబాద్ తెలంగాణా ప్రజలకు, రాజధానిలోని వారికి మంచి ప్రయోజనకారిగా ఉండగలదని భావింపబడుతున్నది.

పాట్నా, మార్చి 20

ఇక్కడ శిక్షణ విమానం ఒకటి కూలిపోయిన ఫలితంగా అందులో ఉన్న ఒకే ఒక పైలట్ మరణించాడు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు నిర్మాణం

ఈ నెల ఆఖరులోగా జరుగగలదని మంత్రి శ్రీ జె. వి. ప్రకటన

హైదరాబాద్, మార్చి 20

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు 1959 ఏప్రిల్ 1వ తేదీనుంచి పని ప్రారంభిస్తుందని మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారు నేడు అసెంబ్లీలో వెల్లడి చేశారు. బోర్డు నిర్మాణం సత్వరమే జరగటానికి అవసరమైన ఏర్పాట్లన్నీ చురుకుగా సాగుతున్నాయని కూడా శ్రీ నరసింగరావు గారు అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ అవతరించినప్పటి నుంచి విద్యుచ్ఛక్తి పథకాలు మంచి అభివృద్ధి లోకి వచ్చినాయని. ఆంధ్ర ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడిన గ్రామాల సంఖ్య 1953-56ల మధ్య 300 నుంచి 881 వరకు పెరిగిందని, 1956-57లో 220 గ్రామాలకు, 1957-58 లో 270 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పింపబడినవని శ్రీ నరసింగరావు గారు అన్నారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు

ఈ సంవత్సరాంతంలోగా మరి 300 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పింప బడతాయనీ, అప్పటికి రాష్ట్రంలోని 16000 గ్రామాలలోను 15000 గ్రామాలకుమాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడవలసి ఉంటుందని, 1959-60 లోకూడా పైవిధంగానే విస్తరణ పథకాలు అమలు జరుపబడతాయనికూడా శ్రీ నరసింగరావుగారు అన్నారు.

1956 నవంబర్ 1 వ తేదీకి తెలంగాణాలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు

[మిగతా 4వ పేజీలో]

నెహ్రూ విగ్రహానికి అంగవైకల్యం

నిరసన సూచకంగా కొత్తగూడెంలో హర్తాల్

కొత్తగూడెం, మార్చి 20

ప్రధాని నెహ్రూ శిలా విగ్రహానికి అంగ వైకల్యం కల్పింప బడటం పట్ల నిరసన ప్రకటిస్తూ ఎల్లందులో నేడు సంపూర్ణ హరతాల్ జరుపబడినది.

గులాంరసూల్ అనే వ్యక్తి పైవిగ్రహం చేతులు రెంటిని గొడ్డలితో నరికివేశాడని అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

రసూల్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసులు పై కేసును దర్యాప్తు చేస్తున్నారని, పూర్తి విచారణ జరపాలని కోరుతూ కొత్తగూడెంలో నేడు సంపూర్ణ హర్తాల్ జరుగనున్నదని కూడా ఈ సందర్భంలో తెలుస్తున్నది.

విళంబి నామ సంవత్సరం
శనివారం, మార్చి 21, 1959
ఫాల్గుణ శు॥ పంచమి
పంచాంగం సూ॥ 6-51
ఆర్ద్రా రా॥ 8-57
వర్జ్యం సా॥ 4-88 మె॥ 6-14 వ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4402
మేనేజ్‌మెంట్: 4950

శనివారం, మార్చి 21, 1959

హర్షదాయకం

అమరజీవి పొట్టి శ్రీరాములు గారి పేరిట నగరంలో ఏర్పాటు చేయబడిన ఉచిత హోమియో వైద్యశాలకు మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు ప్రారంభోత్సవం చేయటం అత్యంత ముదావహం. ఈ వైద్యశాలలో మంచి వైద్యులను ఏర్పాటు చేసిన పక్షంలో, హోమియో వైద్యం గురించి నగరంలో మంచి ప్రచారం జరుగుతుందనటంలో సందేహం లేదు. ప్రతి పట్టణంలోనూ కూడా ఈ విధంగా ఉచిత హోమియో వైద్యశాలలను నెలకొల్పటానికి శ్రీ కొత్తూపు సీతయ్య గుప్త వంటి లోక హితార్థులు పూనుకొన్నట్లయితే, ప్రజలకు ఎంతైనా మేలు చేకూరగలదు.

తక్కిన రంగాలలో జరుగుతున్నట్టుగానే వైద్య రంగంలో కూడా స్వలాభాపేక్ష పెరుగుట బయలు దేరి, అత్యుత్తమ, తగ్గమైన విధానాలను కొనుగోలు నివ్వటంలేదు. ఆలోపతి వైద్యులు, ఆలోపతీ మందులను తయారు చేసే వారు తమకు ఎక్కడ దెబ్బ తగులుతుందోనన్న భయంచేత ఇతర వైద్య విధానాలను ఈసడించటం, వాటిని ప్రభుత్వం ప్రోత్సహించకుండా ఒత్తిడి చేయటం మొదలగు చర్యలకు పూనుకొంటున్నారు. ఈ విషయంలో హోమియోపతీ వైద్య విధానానికి మరీ అన్యాయం జరుగుతున్నది. హోమియోపతి వల్ల ఏమీ ప్రయోజనం లేకపోతే దానిపై ప్రభుత్వం శీతకన్ను వేసినా పరవాలేదు. కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోపతి వైద్యంతో సంబంధం ఉన్న వారిదు ప్రచారానికి లోనై, అత్యుత్తమము, అత్యంత ప్రయోజనకరము అయిన హోమియోపతి వైద్య విధానాన్ని అలక్ష్యం చేస్తున్నారు. ఆలోపతి వైద్య విధానం అనర్థదాయకమైనదని ఎవ్వరూ అనటం లేదు. కాని అది తప్పించి ప్రపంచంలో అసలు మరొక వైద్య మే లేదంటే మాత్రం సహించటం కష్టం. నిజానికి, అలా అనటం శుద్ధపొరపాటు. మంచిని గ్రహించే వారికి అన్ని వైద్య విధానాలలోను మంచి కనిపిస్తుంది. మంచి ఉన్నదంతా స్థూలంగా చెప్పాలంటే, ఆలోపతి శస్త్ర చికిత్సకు, హోమియోపతి రోగ నివృత్తికి, ఆయుర్వేదం బలవర్ధకౌషధాలకు ప్రసిద్ధి. వైద్యులందరికీ ఈ మూడు వైద్య విధానాలలో శిక్షణ ఇస్తే ఎంతైనా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది సాధ్యం కాదనుకొన్నప్పటికీ, హోమియో వైద్య విధానం పట్ల ప్రభుత్వం పక్షపాతి ధోరణి ప్రదర్శించటంలో అర్థంలేదు. రోగాలకు త్వరితంగాను, శాశ్వతంగాను గుణం ఇచ్చేటటువంటి వైద్య విధానం హోమియోపతీ పైగా హోమియో మందులు అతి చౌక. పావలాతో 20 మందికి మందు ఇవ్వవచ్చును. మన దేశ పరిస్థితులకు ఇది సర్వ విధాలా తగిన వైద్యం. బెంగాల్ తర్వాత ఈ వైద్య విధానం ఆంధ్ర ప్రాంతంలో బాగా వ్యాపించింది. అయితే, ప్రభుత్వ పరంగా ఈ వైద్య విధానానికి ఎట్టి ప్రోత్సాహం లేక పోవటం వల్ల మిడిమిడి జ్ఞానంతో వైద్యం చేసే హోమియో వైద్యుల సంఖ్య మితిమీరుతున్నది. ఈ ఆపద నుంచి ఆంధ్ర ప్రజానీకాన్ని కాపాడాలన్నా, గ్రామీణ ప్రాంతాలకు చౌకగా వైద్య సౌకర్యంలభించాలన్నా రాష్ట్ర ప్రభుత్వం ఆలోపతీ వ్యామోహాన్ని తగ్గించుకొనటం, హోమియోపతీని ప్రోత్సహించటం అత్యవసరం. హోమియోపతీ, ప్రకృతి వైద్య విధానాలను ప్రోత్సహించటం నిమిత్తం ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారు వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో ఒక లక్ష రూపాయలు కేటాయించారు. కనీసం రాష్ట్ర రాజధానిలో ఒక హోమియో కళాశాలను, హాస్పిటల్‌ను నెలకొల్పటం ప్రభుత్వం విధి.

పార్లమెంటు భవనం ముందు గృహ సేవకుల ప్రదర్శనలు

నాయకుని నిరాహార దీక్ష

న్యూఢిల్లీ, మార్చి 19

పార్లమెంటు భవనంముందు గత 21 రోజులుగా నిరాహార దీక్ష సాగిస్తున్న అఖిలభారత గృహసేవక్ సంఘ కార్యదర్శి శ్రీ శ్యామ్‌సింగ్ పట్ల సానుభూతిగా నగరంలోని గృహ సేవకులలో చాలా మంది నేడు పనిమానివేశారు.

తర్వాత గృహ సేవకులంతా పెద్ద ఊరేగింపు లేవదీసి శ్యామ్‌సింగ్ నిరాహారదీక్ష సాగిస్తున్న పార్లమెంటు గేటు ముందు ప్రదర్శనలుకూడా జరిపారు.

సోషలిస్టు సభ్యుడు శ్రీ బ్రిజ్‌రాజ్ సింగ్, కాంగ్రెస్ సభ్యుడు కె. ఎల్. శాల్‌మిగీ పైటికి వచ్చి ప్రదర్శకులతో ప్రసంగించారు. గృహ సేవకుల సమస్యను ప్రభుత్వదృష్టికి తేవటం అనేలక్ష్యం సిద్ధించినది కనుక నిరాహారదీక్ష విరమించాలని శ్రీ శ్యామ్‌సింగ్‌కు వారు విజ్ఞప్తి చేశారు.

కార్మిక మంత్రి నందా హామీ

గృహ సేవకులకు సంబంధించిన సమస్యలపై కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్‌సభలో ప్రభుత్వం వారికష్టనష్టాలనుగూర్చి సానుభూతితో ఆలోచిస్తుందని హామీ ఇచ్చారు.

అఖిలభారత గృహ సేవక సంఘం సమర్పించిన నివేదికపై సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్తూ సమస్యకు సంబంధించిన వివిధ విషయాలను సాకల్యంగా పరిశీలించకుండా పార్లమెంటు చర్యతీసుకోవటం కష్టమని ఆయన అన్నారు.

గృహ సేవకుల జీతభత్యాల విషయంపై శాసనం ప్రవేశపెట్టాలన్న విషయాన్ని ప్రస్తావించి రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాన్నిబట్టి నిర్ణయించవలసి ఉంటుందనీ, ప్రస్తుత పరిస్థితిని చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు యీ విషయంలో అంత సుముఖంగా లేరనీ ఆయన అన్నారు.

అసెంబ్లీలో రెండు సవరణ తీర్మానాలు ఆమోదం

హైదరాబాద్, మార్చి 19

భారత రాష్ట్రపతి జారీచేసిన ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం (సవరణ, పరిరక్షణ, 1958 లో పేర్కొన్న శాసన వ్యవహార నిబంధనలకు సంబంధించి నేడు రాష్ట్ర అసెంబ్లీలో రెండు సవరణలు ఆమోదించబడినవి. వీటిని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రతిపాదించారు.

మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు తగు ప్రాధాన్యం

రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వానికి పలువురు సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 20

ఆహారోత్పత్తిని పెంచే విషయంలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రాధాన్యాన్ని గూర్చి రాష్ట్ర అసెంబ్లీలో నిన్నటిదినం ఇరిగేషన్ పద్దుకు సంబంధించిన డిమాండ్లపై చర్చ సందర్భంలో పలువురు సభ్యులు పదే పదే ఉద్ఘాటించారు.

చర్చను ప్రారంభించిన శ్రీ ఎ. సి. సుభాష్‌రెడ్డి (కాంగ్రెస్) నాగార్జున సాగర్ ప్రాజెక్టులో అంతర్భాగమైన కావలి, కనుపూర్ కాలవ పథకాన్ని ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే ప్రారంభించాలని అన్నారు. సోమశిల ప్రాజెక్టును తృతీయ ప్రణాళికలో చేర్చటానికి చర్యలు గైకొనాలని కూడా ఆయన అన్నారు.

శ్రీ నాదమునిరెడ్డి (కాంగ్రెస్) పెద్ద ప్రాజెక్టులవల్ల లాభం ఉండనిచోట్లలో చిన్న తరగతి, మధ్య తరగతుల ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

నిజామ్‌సాగర్ క్రింద ఉన్న సరఫరా కాల్వలను దాని క్రిందవంటే తెరుకు తోటలకు తగినంత నీరు అందేటట్టు అభివృద్ధిచేయాలని శ్రీ శ్రీనివాసరావుగారు (డెమాక్రాట్) అన్నారు.

చర్చలో పాల్గొన్న ఇతర సభ్యులు ఇంకా ఈ క్రింది అభిప్రాయాలు వెల్లడించారు.

అల్లూరి బాపినీడు (కాంగ్రెస్): ఎక్కువ భూములను సాగులోకి తీసుకురావటానికి వీలుగా కృష్ణా, గోదావరి నదులలో పంపింగ్ పథకాలను ప్రవేశపెట్టాలి.

ఆర్. ఎల్. ఎన్. దొర (కాంగ్రెస్): శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో ముఖ్యమైన ఇరిగేషన్ పథకాలేవీ ఎత్తుకోబడలేదు. శ్రీకాకుళంలో వంశధారపైన రెండు చోట్ల (పెద్ద ప్రాజెక్టుకు అవరోధం ఏర్పడకుండా) బ్యారేజీలు నిర్మించాలి. మహేంద్ర తన్యపై కూడా బ్యారేజీ నిర్మించాలి.

శ్రీ బావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర): నాగార్జునసాగర్ కంట్రోల్ బోర్డును రద్దు చేసి, దాని బాధ్యతలను పి. డబ్ల్యు. డి. శాఖకు అప్పగించాలి. శ్రీశైలం ప్రాజెక్టును త్వరలో ప్రారంభించాలి. కృష్ణా, పెన్నార్ ప్రాజెక్టును తిరిగి సంకల్పించాలి.

పి. నరసింగరావుగారు (సోషలిస్టు): కడం ప్రాజెక్టు విచారణ సంఘం రిపోర్టును ప్రభుత్వం సభ్యులందరికీ అందజేయాలి. మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలను పంచాయతీలకు అప్పగించాలి. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు ఉప కాలవలు, సరఫరా కాలవల నిర్మాణంలో ఆలస్యం జరుగుతున్నది. ఇది నివారించబడాలి, మైనర్ ప్రాజెక్టుల విషయంలో తెలంగాణా అలక్ష్యం చేయబడుతున్నది. బడ్జెట్‌లో తగినంత డబ్బు కేటాయించబడలేదు. మొదటి పంచవర్ష ప్రణాళికలో తలపెట్టబడినరాళ్లోలిండ ముదలైన స్పిల్ ఓవర్ ప్రాజెక్టులు ఇంకా ఇప్పటికీ పూర్తి కాకపోవటం విచారకరం.

బి. రామకృష్ణరాజు (కాంగ్రెస్): ఇరిగేషన్ అభివృద్ధి పథకాలలో మైనర్ ఇరిగేషన్ పథకాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. తరుగుజిల్లాలు, వెనుకబడిన జిల్లాలకు ప్రాధాన్యం ఇచ్చి మైనర్ ఇరిగేషన్ పథకాలను అన్ని జిల్లాలకు కేటాయించాలి.

ఆర్. నరసింహారెడ్డి [కాంగ్రెసు]: తెలంగాణాలో మైనర్ ఇరిగేషన్ చెరువులు చాలా భాగం సక్రమంగా నిర్వహించబడటం లేదు.

కె. కేశవరెడ్డి [కాంగ్రెసు]: తెలంగాణాలోని మైనర్ ఇరిగేషన్ చెరువులన్నిటిని సక్రమంగా నిర్వహించినట్లయితే తెలంగాణాలో ఆహారోత్పత్తి బాగా అభివృద్ధిచెందియుండేది. గండిపడ్డ చెరువుల్లో అనేకం ఇప్పటికీ మరమ్మతు చేయబడలేదు.

ఎస్. రాజేశ్వరరావు (కమ్యూనిస్టు): తెలంగాణాలో మైనర్ ఇరిగేషన్ చెరువుల క్రింద ఆయకట్టులను అంచనా వేయటం సక్రమంగా జరగటం లేదు.

ఆర్. శాంతాబాయి (కాంగ్రెస్): కల్వకుర్తిలో తలపెట్టబడిన ఇరిగేషన్ పథకాలేవీ ఇంతవరకు ప్రారంభించకపోవటం విచారకరం.

ఆర్. అప్పారావు (కాంగ్రెస్): కృష్ణా జిల్లాలోని నూజివీడు, తిరువూరు తాలూకాలకు కూడా లాభించేటట్టు నాగార్జున సాగరం ఎడమప్రధాన కాలువను 108 మైళ్లనుండి 140 మైళ్లకు పొడిగించాలి.

శ్రీయుతులు తిమ్మయ్య, బెట్టి, సత్యనారాయణ రాజు, జి. నాగేశ్వరరావు, కె. పుట్టకరెడ్డి, ఎస్. రాములు, వెంకటస్వామిరెడ్డి, సి. హెచ్. నరసింహారాయణ, బాగారెడ్డి, ఎస్. సి. శేషాద్రి, ఎల్. లక్ష్మీదాస్, కె. రామచంద్రారెడ్డి, కె. కోటిరెడ్డి, కె. అప్పారావు, మాధవరావు, ఎ. సత్యనారాయణరాజు, టి. పాపారావు, ఎమ్ ఆర్. అప్పారావు గార్లు కూడా ప్రసంగించారు.

మద్రాసు రాష్ట్రానికి కృష్ణా, గోదావరి నదుల మిగులు నీరు

అవకాశాలను జోనల్ కౌన్సిల్ పరిశీలిస్తున్నదట

మద్రాసు, మార్చి 19

గోదావరి, కృష్ణా నదుల మిగులు నీటిలో కొంతభాగాన్ని మద్రాసు రాష్ట్ర ఉత్తర జిల్లాలలో ఇరిగేషన్ కోసం వినియోగించే విషయమై దక్షిణ జోనల్ కౌన్సిల్ తీవ్రంగా యోచిస్తున్నట్టు నేడు అసెంబ్లీలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కక్కన్ వెల్లడించారు.

ఇరిగేషన్ పద్దులను ప్రతిపాదించిన సందర్భంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

పటాస్కర్ తీర్పు కారణంగా అరనియార్ ప్రాజెక్టు ఆంధ్రలోకి పోయిందనీ, తీర్పును అమలు జరపటంలో చిక్కులను పరిశీలించే టందుకు జోనల్ కౌన్సిల్ ఒక ఉప సంఘాన్ని నియమించినదనీ ఆయన వెల్లడించారు.

రాష్ట్ర విభజన జరిగి ఆంధ్ర ప్రాంతం చీలిపోయిన తర్వాత మద్రాసు రాష్ట్రంలో నీటి వనరులు లోపించాయనీ, ఏవైనా ఉంటే అవి పూర్తిగా సద్వినియోగం చేయబడుతున్నాయనీ ఆయన అన్నారు. మద్రాసు రాష్ట్ర మెట్ట ప్రాంతాల ఉపయోగార్థం ఆంధ్ర, కేరళ రాష్ట్రాల నుంచి మిగులు నీటికోసం ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు.

మద్రాసుకు తిరుత్తని తాలూకా అప్పగింత

అసెంబ్లీలో శ్రీ కళా వెంకట్రావుగారి వెల్లడి

హైదరాబాదు, మార్చి 19

పటాస్కర్ అవార్డు ప్రకారం సరిహద్దు గ్రామాల బదిలీకి సంబంధించిన శాసనాన్ని పార్లమెంట్ తయారు చేసే వరకు, మద్రాసుకు అప్పగింపబడే అవకాశం ఉన్న తిరుత్తని తాలూకా భూస్వాములకు అంతిమ నష్టపరిహారాన్ని చెల్లించటానికి వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకున్నట్టు రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడు అసెంబ్లీలో వెల్లడిచేశారు.

నష్ట పరిహారం చెల్లించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి, మద్రాసు ప్రభుత్వానికి మధ్య ఒడంబడిక ఏమైనా జరిగిందా అన్న ప్రశ్నకు అటువంటి దేమీ జరగలేదని రెవెన్యూమంత్రి సమాధానమిచ్చారు.

పటాస్కర్ అవార్డును అమలు జరిపేటందుకు ముసాయిదా బిల్లు తయారు చేయబడి రాష్ట్ర శాసనసభ పరిశీలనార్థం రాష్ట్రపతికి పంపబడినప్పుడు నష్ట పరిహారం చెల్లింపుకు సంబంధించిన నిబంధనను గురించి పరిశీలించటం జరుగుతుందని రెవెన్యూ మంత్రి అన్నారు.

పై బిల్లు ఎప్పుడు శాసన రూపాన్ని పరించేది, పటాస్కర్ అవార్డు ఎప్పటి నుంచి అమలులోకి వచ్చేది చెప్పటం కష్టమని, కాకపోతే అది ఈ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీ నుంచి అమలు జరుపబడాలని నిర్ణయింపబడినదని శ్రీ వెంకట్రావుగారు మరొక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

సోవియట్ ప్రతినిధి వర్గం భారతదేశ పర్యటన సమాప్తి

స్వదేశానికి ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 19

భారతదేశంలో మూడు వారాల పాటు పర్యటించిన సోవియట్ ప్రతినిధి వర్గం నేడు స్వదేశానికి వైదొలిగినది.

విమానాశ్రయంలో ఉక్కు గనుల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, నూనె గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా, విదేశాంగ వ్యవహారాల ఉప మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మేనన్ మరి కొంతమంది ప్రముఖులు ప్రతినిధి వర్గానికి వీడ్కోలు చెప్పారు. అంతకు ముందు ఇరిగిన విలేకరుల గోష్ఠిలో ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అంద్రియేవ్ భారత ప్రజలను ప్రశంసించారు.

పశ్చిమ జర్మనీలో అమెరికా ఖండాంతర క్షిపణులు

వచ్చేనెల ప్రవేశపెడతారట

వాషింగ్టన్, మార్చి 18

ఉత్తర అట్లాంటిక్ (నాటో) దళాలను మరింత బలవత్తరం చేయటానికిగాను పశ్చిమ జర్మనీలో వచ్చేనెల ఏప్రిల్‌లో "రెడ్‌స్టోన్" ఖండాంతర క్షిపణులను ప్రవేశపెట్టటం జరుగుతుందని అమెరికా సైనికశాఖ నేడు ప్రకటించినది.

200 మైళ్లలోపు ఏ ప్రాంతానైనా "రెడ్‌స్టోన్" వెళ్లి విధ్వంసంచేసి రాగలదు.

పశ్చిమ జర్మనీలో వాటిని ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఇంతకు ముందునుంచి ఉన్నదనీ, బెర్లిన్ ప్రతిష్టంభనకీ, దీనికీ ఎట్టి సంబంధంగాని లేదని సైనికశాఖ తన ప్రకటనలో వివరించినది

అమ్మకం పన్ను చట్టానికి సవరణ

రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, మార్చి 19

బెల్లంపై మొదటి దశలో అమ్మకం పన్నును కోనుగోలు పన్నుగా మార్చటానికి ప్రభుత్వం నిశ్చయించుకొన్నదని ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి గారు రాష్ట్రశాసన సభలో పునరుద్ఘాటించారు. దీనికి సంబంధించి త్వరలోనే ఒక తీర్మానం సభలో ప్రవేశపెట్టబడుతుందని ఆయన అన్నారు.

అమ్మకం పన్ను సవరణ బిల్లుపై చర్చ సందర్భంలో ఆర్థిక మంత్రి పై విషయాన్ని వెల్లడించారు. సవరణ బిల్లు ఆమోదించబడినది.

అమ్మకం పన్ను నుంచి పుస్తకాలను మినహాయించాలని ఒక సభ్యుడు చేసిన సూచనను ఆర్థికమంత్రి అంగీకరించలేదు.

అమ్మకం పన్ను విధింపుకు సంబంధించిన అంచనాలకుగాను ఆర్థిక సంవత్సరాన్ని గాని, లేదా మరే సంవత్సరాన్నైనాగాని ఎంచుకోవచ్చునని వ్యాపారస్తులకు ఇంతవరకు కల్పించబడిన అవకాశం ఈ సవరణ బిల్లుతో తొలగిపోయినది. సవరణ బిల్లు ప్రకారం అమ్మకం పన్ను విధింపుకు సంబంధించిన అంచనాలు ఇక నుంచి మార్చి 31 వ తేదీతో అంతమయ్యే ఆర్థిక సంవత్సరంతో ప్రారంభం కావాలి.

పంచాయతీ నిబంధనలకు సవరణలు

సభవారు రేపటిముందు 1958 గ్రామ పంచాయతీ నిబంధనలకు (నిర్మాణం, ఎన్నికల నిర్వహణ) సంబంధించిన సవరణలను ఆమోదించారు. 1956 హైదరాబాద్ పంచాయతీ చట్టంకింద రూపొందించబడిన ఈ సవరణలను స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు సభలో ప్రతిపాదించారు.

సవరణలు ఆమోదించబడటానికి ముందు శ్రీ డి. కె. సత్యారెడ్డిగారు లేవనెత్తిన ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను స్పీకర్ అంగీకరించలేదు.

సవరణ నిబంధనలను ప్రాంతీయ కమిటీ పరిశీలనకు పంపాలని శ్రీ సత్యారెడ్డిగారు వాదించగా, ప్రస్తుతం ప్రవేశపెట్టిన సవరణలు ప్రాంతీయ కమిటీ అమలులోకి రాకముందు చేయబడిన చట్టం క్రింద జరిగాయి కనుక ప్రాంతీయ కమిటీకి వాటిని పంపవలసిన అవసరం లేదని స్పీకర్ అన్నారు. సవరణ నిబంధనలు సభవారు తర్వాత ఆమోదించారు.

తర్వాత ప్రాంతీయ బిల్లుల నిబంధనలను సవరించటానికి సంబంధించి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఇక్కడ సభవారు ఆమోదించారు.

వ్యాపారస్తులకు జయప్రకాశ్ సూచన

అమృత్‌సర్, మార్చి 19

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఇక్కడ ఒక సభలో వ్యాపారస్తులు తమ సంస్థలను ట్రస్టు సంస్థలుగా మార్చి కార్మికులను వాటిలో భాగస్వాములుగా చేర్చుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ భూదాన కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు.

పార్టీ సంకీర్ణతనుంచి తను ఎందుకు వైదొలగవలసినదీ ప్రస్తావించి, ఒక పార్టీలో సభ్యుడిగా ఉంటే ఎన్నికలలో ఆ పార్టీ అభ్యర్థులను, వారు అసమర్థులైనప్పటికీ బలపర్చవలసి వస్తుందనీ, అందువల్ల నే పార్టీ బంధనాల నుంచి వైదొలగడానికి అయన అన్నారు.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, మార్చి 20

కొండవాగుల నుండి జలవిద్యుత్తును ఉత్పత్తిచేయగల చిన్న చిన్న తరహాకం యంత్రాలను రూపొందించడం కోసం కేంద్ర జలవిద్యుత్తు కమిషను 1956 లో కృషి ప్రారంభించిందని కేంద్ర నీటిపారుదల విద్యుత్తుశాఖ ఉప మంత్రి శ్రీ జయసుఖ్ లాల్ హాథీ లోక్‌సభలో ఈ నెల 17వ తేదీన శ్రీ హేమరాజ్ ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

కొలంబో ప్రణాళిక క్రింద ఇండియా ప్రభుత్వం బ్రిటిష్ ఇంజనీరు శ్రీ అలన్ మాంక్ హౌస్‌ను ఇండియాకు పంపించి యీ పనిలో నియోగించిందనీ, 1958 జూన్‌లో తన ఉద్యోగ కాలపరిమితి తీరిపోగానే ఆయన తిరిగి వెళ్ళిపోయారనీ. అయితే ఈపని ఇంకా సాగుతూనే ఉందనీ, శ్రీ హాథీ వెల్లడించారు.

8 లేక 5 కిలోవాట్లకు ఉత్పత్తి చేయగల టర్బైన్ నమూనా తయారయిందనీ, కాని ఇంకా ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తిచేయగల యంత్రాలను గూర్చి పరిశోధన జరుగుతోందనీ, అందువల్ల ఈ యంత్రాల ఖరీదు ఎంతవుతుందో ఇప్పుడే సూచించడం సాధ్యంగాదనీ అన్నారు.

జలప్రవాహాన్నిబట్టి 3 మొదలు 60 కిలోవాట్లవరకు విద్యుత్తును ఉత్పత్తి చేయగల యంత్రాలను గూర్చి పరిశోధన జరుగుతున్నదని ఉపమంత్రి వివరించారు.

జబ్బు బాగా ముదిరిన దయరోగుల కోసం 4000 ఐంటరి పడకలను ద్వితీయ ప్రణాళిక క్రింద ఏర్పాటు చేయాలని నిర్దేశించబడిందనీ, రాష్ట్ర ప్రభుత్వాలు 3,043 ఐంటరి పడకలను ఏర్పాటు చేయవలసి ఉండగా, అందులో ఇంతవరకు 630 మాత్రమే ఏర్పాటు అయాయనీ ఆరోగ్య మంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ లోక్‌సభలో శ్రీ అజిత్‌సింగ్ సర్నాటీ ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

రెండో ప్రణాళిక మిగతా కాలంలో ఆరోగ్య మంత్రిత్వశాఖ వారు కొత్తగా టి.బి. ఆసుపత్రిని గాని, ఆరోగ్య మందిరాన్ని గాని దేనినీ ఏర్పాటు చేయదలచలేదనీ, స్థలాభావంవల్ల, టి.బి. ఆసుపత్రులు, ఆరోగ్య మందిరాలలో ప్రవేశం దొరకక వేచిఉన్న క్షయ రోగుల సంఖ్య ఎంతో తెలియదనీ, రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలనుండి యీ విషయమై వివరాలు కోరడం జరిగిందనీ శ్రీ సుబోధ్ హన్సదా అడిగిన ప్రశ్నకు శ్రీ కర్మార్కర్ లిఖితంగా జవాబిచ్చారు.

తుంగభద్ర ఎగువ కాల్వ

తుంగభద్ర ఎగువ కాల్వ పథకంలో అంతర్భాగమైన మధ్య పెన్నార్ ప్రణాళిక క్రింద రూ. 330 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. ప్రథమ దశలో ఖర్చు రూ. 298 లక్షలు

లోక్‌సభలో శ్రీ నాగిరెడ్డి, శ్రీ రామ్‌ల ప్రశ్నకు ఇరిగేషన్, విద్యుత్తు శాఖ ఉప మంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ లిఖితంగా జవాబిస్తూ పై సంగతి వెల్లడించారు.

యీ ప్రణాళిక క్రింద మొత్తం సుమారు 84 వేల ఎకరాలు సాగులోకి రాగలదనీ, ప్రథమదశ పూర్తి కాగానే ఈ యావత్తు ఆయకట్టు ప్రాంతానికి నీటి పారుదల సౌకర్యాలు ఏర్పాటు కాగలవనీ ఉప మంత్రి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా నిర్మాణ కార్యక్రమాన్ని యింకా రూపొందించలేదనీ, కార్యక్రమంమీద, డబ్బు లభించడంమీద నిర్మాణం పూర్తి కావడం ఆధారపడి వుంటుందనీ ఉప మంత్రి చెప్పారు.

వైజ్ఞానిక, సాంకేతిక పారిభాషిక పదాలు

"అన్ని భారతీయ భాషలకూ ఒకే రకం వైజ్ఞానిక, సాంకేతిక పారిభాషిక పదాలను తయారు చేయాలన్న ప్రతిపాదన వున్నదా, వుంటే ప్రభుత్వం తీసుకున్న, తీసుకోదల్చిన చర్యలు ఏమిటి?" అని శ్రీ రామకృష్ణన్ గుప్తా లోక్‌సభలో కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. శ్రీమాలీని అడిగారు.

డాక్టర్ శ్రీమాలీ ఆ ప్రశ్నకు యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో యిలా తెలియజేశారు: "కేంద్రప్రభుత్వం 1950లో వైజ్ఞానిక పారిభాషిక పదాల బోర్డును, హిందీలో ఒకరకం వైజ్ఞానిక సాంకేతిక పారిభాషిక పదాలను తయారు చేయడానికి నెలకొల్పింది. వీలైనంతవరకూ యీ పదాలను యితర భాషలకు కూడా వుపయోగిస్తారు. ఈ పని సాగుతోంది.

పోలీసులకు బహుమతులు

"లంచగొండితనం నేరాలకు ఈ సంవత్సరం జనవరి 31 వ తేదీతో అంతమయ్యే ఏడు నెలల్లోను కేంద్ర ప్రభుత్వం క్రింద పనిచేసే పోలీసులెవరికీ శిక్షలు పడలేదు. అయితే 11 మంది మాత్రం అరెస్టయారు. ప్రశంసనీయమైన సేవ చేసినందుకు కేంద్ర పోలీసు సిబ్బంది తాలూకు 5,359 మందికి బహుమతులు యివ్వబడ్డాయి." కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో పై విషయాలను తెలియచేశారు.

ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. పరీక్షలకు వెళ్ళే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు శిక్షణ తరగతులు ప్రారంభమైనాయనీ, అలహాబాదు విశ్వవిద్యాలయం అలహాబాదులో యిట్టి తరగతులను నిర్వహించడానికి అంగీకరించినదనీ, బొంబాయి, ఆగ్రా, మద్రాసు, కలకత్తా విశ్వవిద్యాలయాల వారికి యీ విషయమై వ్రాయడం జరిగినదనీ కేంద్ర దేశీయాంగ ఉపమంత్రిణి శ్రీమతి వజాయి లెట్ ఆల్వా లోక్‌సభలో శ్రీ బి. సి. మల్లిక్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియ జేశారు.

యస్. వి. ఇ. యస్. హైస్కూలు వార్షికోత్సవం

హైదరాబాద్, మార్చి 18

హైదరాబాద్ నల్లకుంట స్వామి వివేకానంద ఉన్నత పాఠశాల వార్షికోత్సవము ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు డాక్టర్ ఎస్. రాంలాల్ గారి అధ్యక్షతన మార్చి 16వ తారీఖున ప్రత్యేకముగ నిర్మింపబడిన సభాస్థలిలో అతి వైభవముగ జరుపబడినది. పురప్రముఖులు, విద్యార్థుల తల్లి దండ్రులు హాజరై తగు ప్రోత్సాహమిచ్చిరి.

యస్. వి. ఇ. యస్. సమితి కార్యదర్శి ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం గారు వార్షిక నివేదికలో ఈ క్రింది విషయములను విశదీకరించిరి: 1957 నుండి పాఠశాల వివిధ క్లిష్ట సమస్యల నెదుర్కొని పురోగమించినది. విద్యార్థుల సంఖ్య దినదినాభివృద్ధి పొందుచున్నందున ప్రస్తుత పాఠశాల భవన విస్తరణ ఒక పెద్దసమస్యగా ఎదుర్కొనవలసి వచ్చినది. అందుచే సముచిత సహాయము ప్రజా రంగము నుండియు, ప్రభుత్వము నుండియు పొందుటకు అభ్యర్థించబడినది. ఈ సంవత్సరము పాఠశాలావరణలో ఉచిత పశువులయము గూడా తెరువబడినది. ప్రాచ్య కళాశాల కూడా ఇచ్చట సాయంకాలమందు నడువబడుచున్నది.

విద్యాశాఖ డైరెక్టరుగారు తమ ఉపన్యాసములో పాఠశాలకు చేతనైన సహాయము చేయబడునని వెలిబుచ్చినారు. ట్రైనింగు కాని ఉపాధ్యాయుల విషయమై ఉపాధ్యాయ శిక్షణకు సాయంకాల తరగతులు పెట్టుకొనిన తగిన సహాయము చేయబడునని తెలియజేసినారు పాఠశాల భవనముతై ప్రజలు విరాళములతో ముందుకువచ్చిన యెడల ప్రభుత్వము తగు సహాయము యివ్వగలదని పేర్కొనినారు నగరములో నల్లకుంట ప్రాంతమున ఉన్నత పాఠశాల లేని లోపము యీ పాఠశాల తీర్చగలదని చెప్పినారు.

ఆటల పోటీలలో గెలుపొందినవారికి పాఠశాల తరపున విద్యాశాఖ డైరెక్టరుగారు బహుమతులు పంచిపెట్టినారు.

పాఠశాల ప్రధానోపాధ్య

కూకట్‌పల్లి యువజన క్లబ్ వార్షికోత్సవం

కూకట్‌పల్లి, మార్చి 20

స్థానిక యువజన క్లబ్ గ్రంథాలయాల వార్షికోత్సవాలు ఈ నెల 15వ తేదీన జరిగినవి.

రాధా కుముదీదేవిగారు గ్రంథాలయానికిగాను 100 రూపాయల విరాళం ఇచ్చారు.

శ్రీ తోట్ల జానకిరామ శర్మ గ్రామ యువకులు చేస్తున్న సాంఘిక సేవను వివరించారు.

హోలీ ఊరేగింపు

హైదరాబాద్, మార్చి 20

కిషన్‌గంజ్ ఆర్యసమాజ్ అధ్వర్యాన ఈ నెల 25 వ తేదీన నగరంలో జరుగనున్న "హోలీ" ఊరేగింపుకు ప్రముఖ ఆర్యసమాజ్ కార్యకర్త శ్రీ పి. సత్యనారాయణగారు సారథ్యం వహిస్తారు.

ఊరేగింపు తర్వాత సుల్తాన్‌బజారులోని శ్రీ వినాయకరావు భవనం ఎదుట బహిరంగసభ జరుగుతుంది.

అమూల్య ఆభరణాల వేలం అమ్మకం

వజ్రాలు, కెంపులు, ముత్యాలు, పచ్చలు, పూర్తి సెట్లు గాజులు, నెక్లెసులు, ఉంగరాలు, దుద్దులు, ముక్కు పుడకలు మొదలైనవి రేపుఉదయం 10 గంటల నుంచి,

పెర్సీస్ హోటల్, సికిందరాబాద్‌లో వేలం చేయబడును.

ఈ వస్తువులను నేడు పగలు 10 గంటల నుంచి 6 గంటల మధ్య చూచుకొన వచ్చును.

ఎన్. ఏ. గుజ్‌డేర్ అండ్ కో

ప్రభుత్వ ముద్రణశాఖ డైరెక్టరు కార్యాలయం
ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాదు.

ఒక మానోటైప్ మెకానిక్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. 6-4-1959 నాటికి దరఖాస్తులు ఈ కార్యాలయానికి చేరవలెను.

అవసరమైన అర్హతలు:- 1. హెచ్. యస్. సి. లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత.

2. మానోటైపు కాంపోజిషన్ శిక్షణ పాఠశాల నుండి కీబోర్డు, కాస్టింగ్ మెకానిజం విషయాలలో సర్టిఫికెట్ పొంది, పూర్తి ప్రత్యక్షానుభవం కలిగి వుండాలి.

3. కనీసం 5 సంవత్సరాల ప్రత్యక్షానుభవం వుండాలి. అభ్యర్థులకు 30 సంవత్సరాలకు పైబడిన వయస్సు ఉండకూడదు. ప్రొబేషన్ కాల పరిమితి ఒక సంవత్సరం.

పిలిచిన యడల ఇంటర్వ్యూకు, ప్రాక్టికల్ పరీక్షకు అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో వచ్చి హాజరు కావలెను.

(సం) జి. చంద్ర
ముద్రణశాఖ డైరెక్టరు తరపున

బహిరంగ ప్రకటన

హైదరాబాద్‌లో వున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో (ఆర్డినరీ ఒరిజినల్ పెట్టిషనరీ జూరిస్‌డిక్షన్) కీర్తిశేషులైన రాబర్ట్ క్లైవ్ ఫారెల్ ఎస్టేట్ విషయంలో

ఓ. పి. నెం: 25 ఆఫ్ 1958

ఎడ్విన్ లాండ్‌సీర్ కాక్ ఫీల్డ్, తండ్రి కేప్టెన్, హెచ్. ఎమ్. వి. కాక్ ఫీల్డ్, నివాసం ట్రైగర్ హాల్, 201- కార్ బండ్, సికింద్రాబాద్ .....పిటిషనర్

1925 వ సంవత్సరపు భారతీయ వారసత్వపు చట్టం 31లోని 278వ సెక్షన్ క్రింద "లెటర్స్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్‌కై" దరఖాస్తు.

దిగువ పేర్కొన్న 2 అంశాలకు సంబంధించిన వారందరూ 1959 ఏప్రిల్ 9వ తేదీ శుక్రవారంనాడు ఉదయం 10-45 గంటలకు ఛాంబర్స్‌లో ఆసీనులై ఉండే న్యాయమూర్తి సమక్షంలోగాని లేక ఈ దరఖాస్తు విచారణ జరిగే సమయంలోగాని హాజరయి ఈ రెండుంఅంశాలకు ఉత్తరువులను ఎందుకు జారీ చేయకూడదో సంజాయిషీ తెలుపుకొనవలెను.

1. కీ॥ శే॥ రాబర్ట్ క్లైవ్ ఫారెల్ ఎస్టేటుకు వారసుడయిన అతని తండ్రి, కీ॥ శే॥ ఎడ్విన్ ఛార్లెస్ ఫారెల్ వ్రాసిన ఆఖరి విలునామా మరియు మరణ శాసనంలోని అంశాలను నెరవేర్చుటకు, ఎస్టేటును పరిపాలించుటకు, భారత దేశంలో ఎక్కడైనా అమలుగా, ఉండే విధంగా పిటిషనరుకు "లెటర్స్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్"ల నిచ్చుట.

2. ఈ కేసు దృష్ట్యా అవసరమని, న్యాయమైనదని భావించబడే ఇతర సహాయాలు నిచ్చుట.

వి-1-7, సైఫాబాద్,
ఖైరతాబాద్ పి. ఓ.,
హైదరాబాద్-4,
తేదీ: 12-3-1959

(సం) జె. ఎ. పింటో,
ఎమ్. ఎన్. పద్మారావు
దరఖాస్తుదారుని అడ్వొకేట్లు

బహిరంగ ప్రకటన

హైదరాబాద్‌లోవున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో (ఆర్డినరీ ఒరిజినల్ పెట్టిషనరీ జూరిస్‌డిక్షన్)

కీ॥ శే॥ ఎడ్విన్ ఛార్లెస్ ఫారెల్ ఆఖరి విలునామా, మరణ శాసనములకు ప్రొబేటు విషయంలో

ఓ. పి. నెం: 26 ఆఫ్ 1958

ఎడ్విన్ లాండ్‌సీర్ కాక్ ఫీల్డ్, తండ్రి కేప్టెన్ హెచ్. ఎమ్. వి. కాక్ ఫీల్డ్, నివాసం-ట్రైగర్ హాల్, 201-కార్ బండ్; సికింద్రాబాద్ పిటిషనర్

1925 వ సంవత్సరపు భారతీయ వారసత్వపు చట్టం 9 లోని 222 వ సెక్షన్ క్రింద దరఖాస్తు

దిగువ పేర్కొన్న 4 అంశాలకు సంబంధించిన వారందరూ, 1959 ఏప్రిల్ 9వ తేదీ శుక్రవారంనాడు ఉదయం 10-45 గంటలకు ఛాంబర్స్‌లో ఆసీనులై ఉండే న్యాయమూర్తి సమక్షంలోగాని లేక ఈ దరఖాస్తు విచారణ జరిగే సమయంలోగాని హాజరయి ఈ నాలుగు అంశాలకు ఉత్తర్వులను ఎందుకు జారీ చేయకూడదో సంజాయిషీ తెలుపుకొనవలెను:

1. కీ॥ శే॥ ఎడ్విన్ ఛార్లెస్ ఫారెల్ వ్రాసిన ఆఖరి విలునామా మరియు మరణ శాసనాలకు ప్రొబేటును, ఏకైక ఎగ్జిక్యూటర్‌గా దరఖాస్తుదారునికి, భారత దేశమంతటా చెల్లుబడయ్యే విధంగా ఇచ్చుట.
2. 1950 ఫిబ్రవరి 6 వ తేదీగాని ఆ ప్రాంతంలోగాని బొంబాయి హైకోర్టులో పిటిషనులో దాఖలు చేయబడినటువంటి ఎడ్విన్ ఛార్లెస్ ఫారెల్ యొక్క ఆఖరి విలునామా మరణశాసనం ఒరిజినలును తిరిగి తప్పించుట. సదరు బొంబాయి పిటిషను ప్రకారం కీ॥ శే॥ ఎడ్విన్ ఛార్లెస్ ఫారెల్ ఆఖరి విలునామా మరణ శాసనాలు ప్రొబేటుకు అర్హతను గలిగిఉన్నవి.
3. కీ॥ శే॥ ఎడ్విన్ ఛార్లెస్ ఫారెల్ ఆఖరి విలునామా మరియు మరణ శాసనాల ప్రొబేటు గురించి పైన తెలిపిన బొంబాయి పిటిషన్‌లో 1950 ఫిబ్రవరి 6 లేక ఆ ప్రాంతంలో బొంబాయి హైకోర్టులో సి.ఎఫ్. ఎస్టేట్, రిజిస్ట్రీ సివిల్ సూట్ దాఖలు చేసిన, 1-2-1940 వ తేదీ ఎఫిడవిట్‌ను తప్పించుట.
4. ఈ కేసు దృష్ట్యా అవసరమని, న్యాయమైనదని భావించబడే ఇతర సహాయాలను ఈ గౌ॥ హైకోర్టు ఇచ్చుట.

వి-1-7, సైఫాబాద్,
ఖైరతాబాద్ పి. ఓ.
హైదరాబాద్-4.
తేదీ: 12-3-1959.

(సం) జె. ఎ. పింటో
ఎమ్. ఎన్. పద్మారావు
పిటిషనరుకు అడ్వొకేట్లు

విజ్ఞాన విశేషాలు

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ

భారత దేశపు ఆహారోత్పత్తిని, నాణ్యాన్ని పెంపొందించడంలో భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ సహాయపడుతున్న పాత్రను యీ సంవత్సరం నివేదికలో వెలువడిన ఆ సంస్థ వార్షిక నివేదిక వివరిస్తోంది.

మొక్కల వ్యాధులను నివారించడమేమిటి, పశుగ్రాసం నాణ్యాన్ని పెంపొందించడమేమిటి, అనేక రకాల క్లిష్ట పరిశోధనలను భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ సాగిస్తోంది.

వీటిలో ముఖ్యంగా చెప్పుకోదగినవేమిటంటే వరి, గోధుమ మొదలైన పంటలకు వచ్చి ఎరువులు వేయడంవల్ల కలిగే లాభాలను గురించి యీ సంస్థ సాగించిన విస్తృత పరిశోధనలు. ఈ పరిశోధనలను బట్టి తేలిందేమిటంటే వరి పంటకు సంబంధించినంతవరకూ, పచ్చి ఎరువులే అత్యధిక ఉత్పత్తి (ఎకరాకు 31.77 మణుగులని అంచనా వేశారు) నిస్తాయని, మామూలు ఎరువులవల్ల ఎకరాకు రాలుబడి 27.21 మణుగులు మాత్రమే వుంటుంది.

1957-58 సంవత్సర కాలంలో నేల సారాన్ని పెంపొందించేందుకు కూడా భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ అనేక పథకాలను అమలు జరిపింది

అస్సాం, జమ్ము-జాక్మీరు, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలోనూ, డెహ్రాడూన్‌లో వన విజ్ఞాన పరిశోధనా సంస్థ ఆవరణలోనూ వన మూలికలను పెంచడానికీ, వాటి ఉపయోగాలను తెలుసుకోడానికి సంబంధించిన వివిధ పరిశోధనా పథకాలను కూడా ఈ సంస్థ నిర్వహిస్తోంది.

తుఫాను హెచ్చరికలు చేసే రాడార్

వాతావరణంలో వచ్చే మార్పులూ, తుఫానుల రాక-వీటిని గురించి సరియైన సమాచారాన్నిచ్చే రాడారు (డెక్కా రకం 41) ను యీ మధ్యనే నాగపూర్‌లో సోస్‌గాంవ్ విమానాశ్రయంలో యేర్పాటు చేశారు.

దేశానికి మధ్యలో వుండడం వల్లా రాత్రిటపా సర్వీసుకు కీలక కేంద్రమవడం వల్లా నాగపూర్ విమానాశ్రయానికి ప్రాముఖ్యం వచ్చింది ఈ రాడారు సహాయంతో, వాతావరణాన్ని నిరంతరమూ పరిశీలిస్తూ ఎప్పుడు కప్పుడు విమానాలకు వాతావరణ మార్పులను గురించి సరియైన సమాచారాన్ని అందజేయ వీలవుతుంది.

ఈ రకం రాడారు బొంబాయిలో సాంతాక్రూజ్ విమానాశ్రయంలోకూడా పనిచేస్తోంది. మద్రాసు, గౌహతి, గయలలో కూడా రాడార్లను ఏర్పాటు చేస్తారు. కలకత్తాలో దమ్‌దమ్ విమానాశ్రయంలోనూ, న్యూఢిల్లీలో సఫ్దర్‌జంగ్ విమానాశ్రయంలోనూ తుఫాను రాకను పసికట్టే అధిక శక్తివంతాలైన రాడార్లను యిదివరకే నెలకొల్పారు

ముఖ్యమైన భారత విమానాశ్రయాలలో ఈరకం రాడార్లను నెలకొల్పడం ఎయిరోనాటికల్ సౌకర్యాలను విస్తృతంచేస్తూ, విమానయానాన్ని సుకరంచేసే కార్యక్రమంలో ఒక భాగం.

ఆహార పదార్థాల నిలవ: కొత్తరకం పరీక్షా సాధనం తయారీ

ఆహార పదార్థాలను నిలవచేసే పరిశ్రమ నేడు భారతదేశంలో అభివృద్ధి చెందుతోంది. ఆహార పదార్థాలను డబ్బాలలో నిలవచేసే ముందు ఆ డబ్బాలు ఎయిర్‌ప్రూఫ్‌గా గాలి చొరకుండా, వున్నాయో లేదో పరీక్షించేందుకు మైసూరులోని కేంద్ర విజ్ఞాన సంస్థ ఒక మేలిరకం సాధనాన్ని తయారు చేసింది.

ఇప్పుడు వాడుకలో వున్న సాధనాలకంటే, యీ కొత్త సాధనంలో యెన్నో సుళువులున్నాయి. ఇది చిన్నది సులభంగా ఒక చోట నుంచి మరోచోటికి తీసుకుపోవచ్చు. డబ్బాలు ఎయిర్‌ప్రూఫ్ అవునో కాదో తక్కువ మాత్రకాలంలో పరీక్షించవచ్చు పైగా, డబ్బా పై ఏ మాత్రం మరకలూ, గుర్తులూ పడకుండా యీ సాధనం పనిచేసుకు పోతుంది. ఇది సమర్థంగా పని చేయాలంటే మరో పరికరం అవసరం. అది సక్షన్ పంపూ లేదా వాక్యూమ్ పంపూ.

నిలవ చేసిన ఆహార పదార్థాల నాణ్యాన్ని కట్టుదిట్టంగా పరీక్షించేందుకు యిది నమ్మకమైన సాధనం ఆహార పదార్థాలను వుత్పత్తి చేసే వారికి, పరిశోధకులకూ కూడా యిది ఎంతో ఉపకరిస్తుంది. ఈ సాధనానికి త్వరలో పేటెంటు వస్తుందని, దీనిని భారతీయులు ఉత్పత్తి చేసేందుకు భారత జాతీయాభివృద్ధిసంస్థయే చొరవ చూపుతోంది.

మాంగనీసు ఖనిజం ఉపయోగాలు: ఒక పుస్తకం ప్రచురణ

భారతదేశంలో దొరికే పలు రకాల నాసిరకం మాంగనీసు ఖనిజాన్ని సద్వినియోగ పరిచేందుకు గల అవకాశాలను గురించి జంషెడ్‌పూరులో జాతీయ ఖనిజ విజ్ఞాన పరిశోధనాలయం కొంతకాలంగా పరిశోధనలు సాగిస్తూ ఇంతవరకూ జరిగిన పరిశోధనల ఫలితాలను 184 పేజీల పుస్తకంగా ప్రచురించారు.

ఈ పుస్తకంలో ఒక పటమూ, నివేదికలనూ, లెక్కలనూ తెలిపే అనేక పట్టికలు వున్నాయి. అకరాలా యిది సమాచార కోశమే. జాతీయ ఖనిజ విజ్ఞాన పరిశోధనాలయంలోనూ, భారత గనుల సమాచార కార్యాలయం లోనూ జరిగిన పరిశీలనల వివరాలే గాక, నాసిరకం మాంగనీసు ఖనిజ ఉపయోగాలూ, వాటిని ఏ విధాలుగా ఎలా ఉపయోగించుకో వచ్చునో తెలిపే పద్ధతులూ ఈ పుస్తకంలో వున్నాయి,

ఈ పుస్తకం యిప్పుడు వెలువడడం ఎంతో సమయోచితంగా వుంది. పరిశోధకులకూ, మాంగనీసు ఖనిజ వ్యాపారులకూ, పారిశ్రామికులకూ యిది యెంతో ఉపయోగకరంగా వుంటుంది. నాసిరకం మాంగనీసు ఉపయోగాలను ప్రచారం చేయడం వల్ల, మేలిరకం ఖనిజానికిగిరాకీ తగ్గి, దానిని మరింత ఉత్తమ ప్రయోజనాలకు ఉపయోగించుకో వీలవుతుంది.

భారత దేశానికి విదేశ మారకద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్న సరుకులలో మాంగనీసు ఖనిజం ఒకటి. మన దేశంసాలీనా 800 లక్షల రూపాయల విలువైన 16 లక్షల టన్నుల మాంగనీసును ఎగుమతి చేస్తోంది. ప్రస్తుత గని త్రవ్వకం రేటు ప్రకారం, మనకు యిప్పుడున్న మేలిరకం మాంగనీసు ఖనిజం నుప్పై సంవత్సరాలు ఎక్కువ కాలానికి చాలదని అంచనా వేశారు.

ధరవరలు

కౌమ్టూరు సీతయ్య గుప్త దుకాణం

ఉప్పుగూడ హైదరాబాద్.
శుక్రవారం 20-3-59

నన్నియ్యం	67-0-0 73-0-0
,, కొత్త	58-0-0 64-0-0
దొడ్డి బియ్యం	54-0-0 56-0-0
బియ్యం అక్కుళ్లు	56-0-0 58-0-0
19 నెం. బియ్యం	56-0-0 58-8-0
గొట్టెబియ్యము	51-8-0 52-0-0
తెల్ల జొన్నలు	39-0-0 41-8-0
సజ్జ ,,	94-0-0 55-0-0
పచ్చ ,,	83-0-0 —
పసుపు	65-0-0 69-0-0
కందులు	64-0-0 71-4-0
ఎర్రకందులు చి॥	60-0-0 63-0-0
పెసలు	57-0-0 62-0-0
మినుములు	58-0-0 60-0-0
శనగలు	68-8-0 69-0-0
ఉలవలు	84-0-0 86-8-0
తెల్లము	55-0-0 62-4-0
మిర్చి దొడ్డు	141-0-0 160-0-0
మిర్చి సన్నవి	150-0-0 200-0-0
చింతపండు	95-0-0 120-0-0
చింతపండు పా॥	71-0-0 79-0-0
ఉల్లిగడ్డ	13-0-0 17-0-0
గోధుమలు	77-0-0 83-4-0
,, ఎర్ర॥	64-0-0 67-0-0
,, మక్క	74-0-0 75-0-0
కుసుమలు	51-0-0 54-0-0
నువ్వులు	85-0-0 105-0-0
ఇలాతిపలుకు చి॥	64-0-0 —
ఇలాతిపలుకు పె॥	90-0-0 91-0-0
ఆముదాలు	61-5-0 62-4-0
పత్తిగింజలు	37-8-0 39-12-0
నూనె (నే॥12 కి)	17-6-0 —
కందిపప్పు పె॥	81-0-0 84-0-0
కందిపప్పు చి॥	78-0-0 82-0-0
మినపపప్పు	75-0-0 78-0-0
పెసరపప్పు	80-0-0 85-0-0
శనగపప్పు	80-0-0 82-0-0
సిరశనగపప్పు	75-0-0 77-0-0
లంకపప్పు	69-0-0 —
ధనియాలు	120-0-0 123-12-0
ఇలాతికాయ	62-0-0 —

వెండి, బంగారం ధరలు

(దెబ్బడ భూమయ్య నారాయణ దుకాణం)

తేజాపు బంగారం	119.00
సాక్‌మార్క్ వెండి	119.25
వెండి తులం 100 కి	201.00
వెండి తులం 10	2.08
నవరత్న	7[illegible]

బందర్ ఉప ఎన్నిక ఏప్రిల్ 19 వ తేదీన పోలింగ్

హైదరాబాద్, మార్చి 19

బందరు నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి జరిగే ఎన్నికలో వచ్చే ఏప్రిల్ నెల 19వ తేదీన ఉదయం 9-00 గంటల నుంచి సాయంత్రం 4 గంటల దాకా పోలింగ్ జరుగుతుంది

బాలట్ పత్రంపై గుర్తుపెట్టే పద్ధతి ద్వారా అన్ని పోలింగ్ స్టేషన్లలోను ఓటింగ్ జరుగుతుంది.

రేడియో

ఆదివారం, మార్చి 22, 1959

హైదరాబాద్ [ఎ]

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (గ్రా. కి.) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 అమరవాణి-సంస్కృత కార్యక్రమము (విజయవాడనుండి కిలే) 7-30 విజయవాడవలె 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వై. సత్యనారాయణ: సితార్ [illegible] కొత్త హిందీ గీతాలు [illegible] పిల్లల కార్యక్రమము (హిందీ 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (గ్రా. కి. 1-00 రంగవల్లి-స్త్రీల కార్యక్రమము 1-30 పారమార్థికోపాధ్యాయ: గీత్, భజన్ 1-50 తెలుగులో వార్తలు 2-00 వై. సత్యనారాయణ: సితార్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం-పిల్లల కార్యక్రమము, ఇల్లిశకునం: నాటిక 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడములో కార్యక్రమము 7-30 వార్తా ప్రదర్శిని విజయవాడ నుండి కిలే) 7-40 చిత్ర సీమ (గ్రా. కి.) 8-00 కె. అనంతరామరావు: వయొలిన్ 8-30 మేటర్స్ ఆఫ్ మొమెంట్ (ఢిల్లీ నుండి కిలే) 8-50 వై. సత్యనారాయణ: సితార్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఎమ్. వి. సంపత్ కుమార్: గీత్, భజన్ 9-50 సుగమ్ సంగీత్ (స్టూ. కి.) లతా మంగేష్‌కర్. ఆశా భోంస్లే 10-00 భక్తిరంజని [విజయవాడనుండి కిలే] 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి. 9-00 కె. అనంతరామరావు: వయొలిన్ 9-30 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతము (గ్రా. కి.) 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, భారతీయ పంచాంగవర్ణము, ప్రవచనము: పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-15 వేణువు: [illegible] విద్యాంసుడు 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

257.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, ప్రసారాలు 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 అమరవాణి-సంస్కృత కార్యక్రమము, సామవేద ప్రవచనం: శేవాంకర్ జేశార్ భాయ్ త్రివేది (స్టూ. కి.) మహాభారతము నుండి) కావ్యపఠనము 7-30 బాలమురళీ కృష్ణ మేళరాగాలు 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పాలవెల్లి-చిన్నపిల్లల కార్యక్రమము, అన్నయ్య పరీక్షలు ప్రసార సమాప్తి.

మ॥ 1-00 రంగవల్లి — స్త్రీల కార్యక్రమము [హైదరాబాద్ నుండి కిలే] 1-30 బడేగులామ్ అలీఖాన్ [గ్రా. కి.] 1-50 తెలుగులో వార్తలు 2-00 ఆశా భోంస్లే రికార్డులు 3-00 కె. జె. జోసెఫ్: వీణ [తిరువనంతపురం నుండి కిలే] 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ప్రసంగము: పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వార్తా ప్రదర్శిని 7-40 లలిత సంగీతం: కె. ఎస్. వీరరాఘవన్ 8-00 టి. విశ్వనాథన్: వేణువు (స్టూ. కి.) 8-30 హైదరాబాద్ ఎ వలె 8-45 డి. కె. పట్టమ్మాళ్ [గ్రా. కి.] 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత సంగీతం: కె. ఎస్. వీరరాఘవన్ 9-30 ఆంధ్రదేశపు జానపద గీతాలు, సమర్పణ: ప్రయాగ నరసింహశాస్త్రి 9-50 ఉభయ కుశలోపరి-ప్రశ్నల ఉత్తరాలకు జవాబులు 10-00 భక్తిరంజని 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

గఫార్‌ఖాన్ అప్పీలు త్రోసివేత

లాహోర్, మార్చి 19

రాజద్రోహ నేరం క్రింద గత యేడాది తనని అరెస్టు చేసిన విషయంపై మాజీ రెడ్‌షర్ట్ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ చేసిన అప్పీలును పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు నేడు కొట్టివేసినది.

దుబ్బాకలో సహకార పరపతిసంఘం స్థాపన

సిద్దిపేట, మార్చి 18

సిద్దిపేట తాలూకాలోని దుబ్బాక ప్రథమ దశ అభివృద్ధి బ్లాకులో ఇటీవల ఒక సహకార పరపతి సంఘం నెలకొల్పబడినది.

పై సంఘం అధ్యక్షులుగా శ్రీ పి. సోమేశ్వరరావు ఉపాధ్యక్షుడుగా శ్రీ కుల్లూరి మల్లయ్య, కోశాధిపతిగా శ్రీ పంగారి రాజయ్య, డైరక్టర్లుగా శ్రీయుతులు ఇ. లింగయ్య, జి. రాజయ్య, ఎకరామొద్దీన్, రాంచర్ల యల్లయ్య, వేళ్లేటి చంద్రయ్యగార్లు నామినేట్ చేయబడినారు.

పై సంఘంగాక, ఈ నెల 10 వ తేదీన దుబ్బాకలో శారదా మహిళా వాడీ, గృహ పరిశ్రమల సహకార సంఘాన్ని కూడా స్థాపించారు. ఈ సంఘానికి ఈ దిగువ వారిని కార్య నిర్వాహకులుగా ఎన్నుకొన్నారు: అధ్యక్షురాలు శ్రీమతి ఇ. వెంకటరామమ్మగారు; ఉపాధ్యక్షురాలు శ్రీమతి పి. బుచ్చమ్మగారు; కార్యదర్శిని శ్రీమతి సి. సువర్ణమ్మగారు; కోశాధిపతి శ్రీమతి టి. సరస్వతిగారు.

అదేరోజున దర్బారంలో ఉన్ని పారిశ్రామిక సంఘం నెలకొల్పబడి, అధ్యక్షుడుగా శ్రీ బి. మల్లయ్య, ఉపాధ్యక్షుడుగా శ్రీ కె. యల్లయ్య, కార్యదర్శిగా శ్రీ యస్. బాలయ్య, కోశాధిపతిగా శ్రీ బి. మైసయ్య ఎన్నికైనారు

కైరోలో కమ్యూనిస్టు సంపాదకునిపై ఆంక్ష

గృహనిర్బంధం

కైరో, మార్చి 19

కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా నాసర్ ప్రారంభించిన దండయాత్రలో సహకరించటానికి నిరాకరించినందుకు నాను కైరోలోని కమ్యూనిస్టు పత్రిక "అల్ మాసా" సంపాదకుడు ఖాలిద్ మొహిదీన్ గృహ నిర్బంధంలో ఉంచబడినట్టు కమ్యూనిస్టు దినపత్రిక "నాల్ నీడా" నేడు ప్రకటించినది.

(అరబ్ రిపబ్లిక్ ఆంతరంగిక మంత్రి జకరియా మొహిదీన బంధువులైన ఖాలిద్ మొహిదీన్‌ను మార్చి 12 వ తేదీన సంపాదక పదవి నుంచి తొలగించి "దీర్ఘకాల సెలవు"పై పైటికి పంపించారట.)

పంజాబ్‌కు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల పయనం

అక్కడి పరిస్థితిని పరిశీలించటానికి

న్యూఢిల్లీ, మార్చి 19

అకాలీలు, కమ్యూనిస్టులు ప్రారంభించిన ఆందోళనవల్ల పంజాబ్‌లో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితిని పరిశీలించడానికిగాను కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశంపై కొందరు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు నేటిరాత్రి అక్కడికి వెళ్లేరు వెళ్ళారు పంజాబ్‌లో వారు మూడు రోజులు పర్యటిస్తారు. శ్రీయుతులు బలరామ్‌రెడ్డి, ఓంకారనాథ్, శ్రీమతి సుచేతా కృపలానీ మొదలయినవారు వారిలో ఉన్నారు.

గురుద్వారాల వివాదం మధ్యవర్తి తీర్పుకు పంపాలని తారాసింగ్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 19

గురుద్వారాల విషయంపై అకాలీదళానికి, పంజాబ్ ప్రభుత్వానికి మధ్య లేచిన వివాదాన్ని మధ్యవర్తి తీర్పుకు పంపాలని తారాసింగ్ సూచించాడు.

అకాలీదళ కార్యదర్శి సర్దార్ రాజ్‌పాల్ సింగ్ సమాచారం ప్రకారం తారాసింగ్ ఈ విషయాన్ని ధర్మశాలా సబ్‌జైల్ నుంచి మార్చి 14వ తేదీన ప్రధాని నెహ్రూకు వ్రాసిన లేఖలో సూచించినట్లు తెలుస్తున్నది.

మధ్యవర్తులుగా ఆచార్య వినోబా భావే, సి. రాజగోపాలాచారి, జయప్రకాశ్ నారాయణ్ గార్ల పేర్లను తారాసింగ్ సూచించాడట. ఈ పేర్లు సూచించకపోయినట్టయితే ప్రధాని తనకిష్టం వచ్చిన వారిని ఎవరైనా నియమించవచ్చునని అతడు అన్నాడట

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ

పాండవోద్యోగవిజయములు

(తెలుగు నాటకం)

వీరపాటి, ధులిపాల, పులిపాటి, మల్లాది మొ॥ నటీనటులతో

1959 మార్చి 21 శనివారం నాడు రాత్రి 9 గంటలకు

ఎగ్జిబిషన్ థియేటర్, హైదరాబాద్‌లో

టిక్కెట్లు: 3, 2, 1

నాటకం తర్వాత సికిందరాబాద్‌కు, మలక్‌పేటకు, నరసింగరావుకు ఆర్.టి.సి. బస్సులు ఉంటాయి

వివరాలకు: అకాడెమీ ఆఫీసు, ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్, ఫోన్: 31676

ప్రభుత్వ వేలం అమ్మకం

హైదరాబాద్ జిల్లా కలెక్టరు వారి ఆదేశానుసారం, నిజాంషాహిరోడ్‌లో శ్రీ కందూరి వెంకయ్యగారికి చెందిన 5-3-1056 నెంబరు స్థలం సోమవారం ఏప్రిల్ 13వ తేదీన ఉ॥ 11 గంటలకు ఆదాయపుపన్నును వసూలుచేసే నిమిత్తం వేలం వేయబడును. ఇతర వివరాలకు, ఇంటిని చూచుకొనడానికి క్రింది పేరునామాతో సంప్రదించండి:

కైలాస్ సర్వీసెస్

గవర్నమెంట్ ఆక్షనర్స్, కోఆపరేటివ్ రిజిస్ట్రారు కార్యాలయం ఎదుట, 4-3-396 సుపెహదీ రామ్‌కోడ్, హైదరాబాద్.

PLAZA ప్లాజా — 14వ దిగ్విజయ వారం — సికిందరాబాద్ ఫోన్: 6555

సెసిల్ బి. డీమిల్లీ వారి

ది టెన్ కమాండ్‌మెంట్స్

"THE TEN COMMANDMENTS"

అటల సమయాలు: సా॥ 5-00, 9-15

ఆఖరి రోజులు! త్వరపడండి!!

6 వ దిగ్విజయ వారం!

విక్రమ్ ప్రొడక్షన్స్‌వారి

రాజా మలయసింహ

రంజన్, రాజసులోచన, జానకి,

సి. ఎస్. ఆర్., డా॥ శివరామకృష్ణయ్య.

దీపక్ మహల్, హైదరాబాద్ — ప్యారడైజ్, సికిందరాబాద్

అటల సమయాలు: 2-30, 6-00, 9-30.

రామా, వరంగల్

— నవయుగ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!



జూనియర్ శ్రీరంజని, కృష్ణకుమారి, గిరిజ,

అమర్‌నాథ్, సి.ఎస్.ఆర్, చలం, రమణారెడ్డి, పేకేటి

డ్యాన్సులు: గోపీకృష్ణ, ఇ.వి. సరోజ

చిత్రటాకీస్-సికిందరాబాద్

అటల సమయాలు: 2-30, 6-00, 9-30

— పూర్ణారిలీజ్ —

6 వ దిగ్విజయ సంయుక్త వారం!

సుజాతా పిక్చర్స్ వారి

సతీతులసి

వరలక్ష్మి, కృష్ణకుమారి, గుమ్మడి, అమర్‌నాథ్, మిట్టూబరావు

సాగర్, హైదరాబాద్ — రాజేశ్వర్, సిక

తెలంగాణా గ్రామోద్యోగులకు వేతనాల ఏర్పాటు

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 20

కరీంనగరం జిల్లాలోని రేగులపల్లి గ్రామం పట్వారీ శ్రీ చింతల తిరుపతి అనే ఆయన మోసంచేసి లావుని భూములకు పట్టా పొందాడని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రశ్నోత్తరాల సమయంలో నేడు అసెంబ్లీలో చెప్పడించారు. ఈ విషయమై ప్రస్తుతం విచారణ జరుగుతున్నదని, విచారణ జరిగే వరకు అతనిని సస్పెండ్ చేయటం జరిగిందనిన్నే శ్రీ వెంకటరావుగారు అన్నారు. పట్వారీకి ఇచ్చిన పట్టాలను రద్దు చేయటానికిగాను జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌ను నివేదిక పంపవలసిందిగా ఆదేశించారని, ఆ నివేదిక అందిన వెంటనే కలెక్టర్ పట్టాన రద్దు చేయగలరని మంత్రి గారు తెలియజేశారు. డిపార్టుమెంటు ద్వారా చర్య తీసుకొనటమేగాక, అవసరమైతే పట్వారీపై కేసు పెట్టవలసిందిగా కూడా ప్రభుత్వం కలెక్టర్‌ను ఆదేశించినదని శ్రీ వెంకటరావుగారు అన్నారు.

తెలంగాణా గ్రామోద్యోగులు

తెలంగాణా గ్రామోద్యోగులకు గ్రామ కమిషన్ పద్ధతిని కాక జీతాల పద్ధతిని ప్రవేశపెట్టే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని శ్రీ కళా వెంకటరావుగారు శ్రీ వి. వి. రాజేశ్వరరావుగారి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

అనంతపురం జిల్లాలోని పాతూరుకు 8,69,400 రూపాయల వ్యయంతో విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలన్న ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు శ్రీ జి. రాయుడప్పగారికి తెలియజేసారు.

శ్రీ శేషాద్రిగారు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, తుంగభద్ర విద్యుచ్ఛక్తి పథకంద్వారా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌కు 27,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభిస్తున్నదని శ్రీ కె. వి. నరసింగరావుగారు వెల్లడించారు. మైసూర్ రాష్ట్రంలోని సారవతి ప్రాజెక్టు మొదటి యూనిట్ పనిచేయటం ప్రారంభం అయినతర్వాత తుంగభద్రా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు 28,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభించగలదని మంత్రిగారు తెలియజేశారు. 1962 నాటికి ఒక్కొక్కటి 9 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయగల 4 యూనిట్లను నెలకొల్పటం జరిగిందని, ఈ పథకంకింద మరో నాలుగు యూనిట్లను నెలకొల్పవలసి ఉన్నదని మంత్రిగారు తెలియజేశారు.

ఆంధ్ర ప్రాంతంలోని గ్రామ పంచాయతీల గడువును మరో రెండేళ్ళు పొడిగించాలన్న ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం దృష్టిలో లేదని శ్రీ శివయ్య ప్రశ్నకు స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు సమాధానమిచ్చారు.

కొనుగోలు ధరల సూచీ సంఖ్యలను మన రాష్ట్రంలోని కొన్ని పారిశ్రామిక కేంద్రాలకు తయారు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాలకు కాదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, శ్రీ ఎస్. కాశీరెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఆ కేంద్రాలు ఇవి: హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, ఏలూరు, విశాఖపట్నం. ఈ కేంద్రాలను పూర్వపు మద్రాసు, హైదరాబాద్ ప్రభుత్వాలు నిర్ణయించినవి

ప్రణాళికా వ్యయం

1959-60 సంవత్సరంలో రాష్ట్ర ప్రణాళికకు ప్లానింగ్ కమిషన్ మంజూరు చేసిన పెట్టుబడి వ్యయం 87.66 కోట్ల రూపాయలని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ ప్రశ్నకు సమాధానం చెప్పారు. 1959-60 సంవత్సరానికి లోగడ రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన ఖర్చు అంచనా 42.08 కోట్ల రూపాయలు.

నాగర్‌కర్నూలు తాలూకాకు చెందిన గుడ్లనర్వ గ్రామానికి చెందిన రాయపురెడ్డి అనే అతడు జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నుంచి అతడు (రాయపురెడ్డి) వెనుకబడిన తరగతికి చెందిన వాడని సర్టిఫికెట్ పొంది, ఆ తర్వాత దానిని పారిజన సర్టిఫికెట్‌గా మార్చి, ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో సీటు సంపాదించాడని విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు శ్రీ మహేంద్రనాథ్ ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పడించారు. శ్రీ రాయపురెడ్డిపై ఏమి చర్య తీసుకోవాలనే విషయం ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారుల పరిశీలనలో ఉన్నదని మంత్రిగారు తెలియజేసారు.

షెడ్యూల్డు కులాలవారికి, షెడ్యూల్డు జాతులవారికి, క్రిస్టియన్ మతానికి మారిన షెడ్యూల్డు కులాల వారి యొక్క మొదట రెండు తరాలవారికి ప్రభుత్వం ఇచ్చే సదుపాయం ఎస్. సి. ఎస్. టి సి విషయంలో రెండుసార్లు, కాలేజీ తరగతులలో పై తేడాసారి ఇవ్వబడుతున్నదని విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు శ్రీ కాశీరెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

మిగులు తక్కువ జిల్లాలలో ధాన్యం సేకరణ నిలుపుదల

కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 20

వరంగల్, నిజామాబాద్, శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాలలో ధాన్యం సేకరించవద్దని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్టు నేడు లోక్‌సభలో ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ థామస్ వెల్లడించారు.

శ్రీ ఇ. మధుసూధనరావ్, శ్రీ రామిరెడ్డిగార్లు అడిగిన ప్రశ్నకు సమాధానంలో శ్రీ థామస్ ఈ విషయాన్ని వెల్లడించారు.

ఇతర జిల్లాలతో పోలిస్తే శ్రీకాకుళం, చిత్తూరు, వరంగల్, నిజామాబాద్ జిల్లాలలో ధాన్యం మిగులు తక్కువ గనుక ధాన్యాన్ని సేకరించవద్దని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్టు శ్రీ థామస్ వెల్లడించారు.

పై జిల్లాలలో సాధ్యమైనంత వరకు ధాన్యం సేకరించకుండా ఉండటానికి కేంద్రం ప్రయత్నిస్తుందని, ఆ జిల్లాల వ్యాపారస్తులు, మిల్లర్లు తమ తమ తరాముగా అమ్మజూపిన ధాన్యాన్ని మాత్రమే స్వీకరించటం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సమాధానం చెప్పినట్టు శ్రీ థామస్ తెలియజేశారు.

దీనిపై పలువురు ఆంధ్ర సభ్యులు అనుబంధ ప్రశ్నలు వేశారు. స్పీకర్ శ్రీ అయ్యంగార్ జోక్యం చేసుకుని తాము చిత్తూరుజిల్లానుంచి ఎన్నికైనప్పటికీ, అధ్యక్ష స్థానంలో ఉన్నందువల్ల ప్రశ్నలువేసే అవకాశం లేకపోయిందనీ, అయినా ప్రభుత్వం కరువు జిల్లాలనుంచి—అక్కడి వ్యాపారస్తులు అమ్మజూపినప్పటికీ—ధాన్యాన్ని కొనబోదని ఆశిస్తున్నాననీ అన్నారు.

సాగర్ సంఘం చిత్రానికి రాష్ట్రపతి స్వర్ణపథకం

(1వ పేజీ తరువాయి)

"మోటెర్స్" అనే చిత్రానికి కూడా ఆల్ ఇండియా మెరిట్ సర్టిఫికెట్ ఇస్తారు.

పిల్లల చిత్రాలలో ప్రధాని స్వర్ణపతకాన్ని పొందదగినది ఏదీ కనిపించలేదు. "లిర్సా అండ్ ది మాజిక్ డాల్" ఇంగ్లీషు చిత్రానికి ఆల్ ఇండియా మెరిట్ సర్టిఫికెట్ మట్టుకు ఇస్తారు.

ఆ యా భాషలలో ఉత్తమమైనవిగా ఈ దిగువ పేర్కొనబడుతున్న చిత్రాలకు రాష్ట్రపతి వెండిపతకాలు బహూకరించబడతాయి.

1. సాగర్ సంగమ్ (బెంగాలీ), 2. స్కూల్ మాస్టర్ (కన్నడ), 3 మధుమతీ (హిందీ), 4. రోంగా పోలీస్ (అస్సామీస్), 5. పెళ్లినాటి ప్రమాణాలు (తెలుగు).

ఈ క్రింది పది చిత్రాలకు ప్రాంతీయ మెరిట్ సర్టిఫికేట్లు ఇవ్వబడతాయి:

లాజ్‌వంతి, కారిగర్ (హిందీ) ఢాక్రీ జాగో (మరాఠీ), జల్సాఘర్, డాల్ హార్కుర్ (బెంగాలీ), తంగపడుపై, అన్నాయై అనాయ్ (తమిళం), మాంగల్యబలం (తెలుగు), నాయర్ పిడిచ్చ పులివార్ రాండి డాంగ్ జీ.

న్యూఢిల్లీలో డాక్టర్ ఎస్. కె సిద్ధాంత అధ్యక్షతన కేంద్ర ఎవార్డుల కమిటీ సమావేశాలు జరిపి ఈ ఎవార్డులను నిర్ణయించినది. అధ్యక్షునితోకలిసి కళా, సాహిత్య రంగాలలో ప్రసిద్ధులైన వారు మొత్తం 12 మంది ఈ కమిటీలో సభ్యులు.

సభ్యుల ప్రసంగాలకు విరుద్ధమైనప్రచారణలు క్షమార్హమైనవి కావని స్పీకర్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 19

అసెంబ్లీలో ఏ సభ్యుడైనా చెప్పే విషయాన్ని మనం పూర్వకంగా గాని, మరే విధంగా అయినాగాని యథార్థానికి భిన్నంగా ప్రచురించటం పాఠకులకు భంగం కలిగించటం కాగలదని స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుగారు నేడు శాసనసభలో ప్రకటించారు.

మద్రాసునుకుచెందిన "ఆంధ్ర పత్రిక"లో ప్రచురింపబడిన ఒక వార్తనుగురించి ప్రస్తావిస్తూ శ్రీ కాళేశ్వరరావు గారు పై విధంగా తమ అక్షేపణను వెల్లడి చేయటం జరిగింది.

తెలుగు – కన్నడ లిపులు ఏకీకరింపబడటంవల్ల తెలుగు లిపి రూపం చెడిపోదని విద్యామంత్రి హామీ ఇవ్వలేకపోయినారని మద్రాసునుంచి ప్రకటింపబడే ఆంధ్రపత్రిక ప్రచురించింది.

ప్రశ్నోత్తరాల సమయంలో విద్యాశాఖ మంత్రి చేసిన ప్రకటనకు ఇది పూర్తిగా భిన్నమైనదని ప్రకటిస్తూ, అలా ప్రచురించినందుకుగాను నాలుగు రోజులలోగా తమ సంతాపాన్ని వెల్లడిస్తూ క్షమార్పణలను ప్రకటించవలసిందని స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుగారు పై పత్రికకు ఆదేశించారు.

పై క్షమార్పణ, నిర్ణయింపబడిన గడువులోగా ప్రకటింపబడని పక్షంలో పై విషయాన్ని హక్కుల సంఘ పరిశీలనకు అప్పగించవలసి వస్తుందని కూడా శ్రీ కాళేశ్వరరావుగారు వెల్లడి చేశారు.

ఆనంతరం, ప్రతిపక్ష నాయకుడుగా వ్యవహరిస్తున్న శ్రీ రావి నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, పత్రికలకు కూడా కొన్ని హక్కులున్న వన్నారు. మంత్రిగారు అన్నదాని పైన, వ్యాఖ్యానించటం మాత్రమే జరిగిందని, అందులో పత్రిక చేసిన పొరపాటేమీ లేదనీ తాము అభిప్రాయ పడుతున్నట్టుగా శ్రీ నారాయణ రెడ్డి గారు తెలియపరిచారు. పత్రికలు ఒక స్వతంత్ర ప్రతిపత్తి కలవనే విషయాన్ని మనం మనసులో ఉంచుకోవాలని కూడా ఆయన నొక్కి వక్కాణించారు.

శ్రీ నారాయణ రెడ్డి గారి అభిప్రాయం ఏదైనా, అసెంబ్లీలో సభ్యులు చేసే ప్రసంగాలు యథేచ్ఛగా వక్రమార్గాన ప్రచురింపబడటం క్షమార్హం కాదని శ్రీ కాళేశ్వరరావు గారు అన్నారు, టేపరికార్డు చేయబడిన ప్రసంగానికి పత్రికలో ప్రచురింపబడిన వార్త భిన్నంగా ఉన్నదని కూడా ఆయన తెలియజేశారు.

సభ్యుల హక్కులు సురక్షింపబడటం అవసరమే అయినా, అది పత్రికా స్వాతంత్ర్యానికి భంగం కలిగించేదికాకూడదని శ్రీ నారాయణ రెడ్డిగారు అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ సార్వభౌమాధికారాలుగల సంస్థఅని, పత్రికా స్వాతంత్ర్యం అనేది దానిసభ్యుల హక్కులను నిరోధించటంగాని, తగ్గించటంగాని లేదా ఆ హక్కులకు భంగం కలిగించటం గాని జరగరాదని శ్రీ కాళేశ్వరరావుగారు ఉద్ఘాటించారు,

పత్రికా ప్రపంచం పిలుస్తున్నంత వరకు స్వతంత్ర్యంగా వ్యవహరించాలనే సభ్యులందరు వాంఛిస్తున్నారని, కాకపోతే, అది అనవసరమైన అపవాదులు వేయరాదని స్పీకర్ అన్నారు.

అనంతరం, కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ గారు మాట్లాడుతూ పత్రికల హక్కులు ఏవిధంగా సంరక్షింపబడగలవో తెలుసుకోవాలనీ కోరారు.

ఆమెకు సమాధానమిస్తూ, శ్రీ కాళేశ్వరరావు గారు "నేనుప్రజాస్వామ్య వాదిని, పత్రికా స్వాతంత్ర్యాన్ని సమర్థిస్తాను" అన్నారు.

శాసన సభ్యుల హక్కులకు భంగం వాటిల్లినదన్న విషయం నిర్ధారింపబడితే గనుగా, క్షమార్పణ కోరవలసిందని స్పీకర్ పత్రికను ఆదేశించటం సబబుగా ఉంటుందా అని డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండా లక్ష్మణ్ అడిగారు.

దానిపై స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు గారు మాట్లాడుతూ, తమ చర్య క్షమార్హమైనదే ఉన్నదని, హక్కులకు భంగం కలిగించినట్టు వాదించటానికి తగిన ఆధారాలన్నీ ఉన్నవని అన్నారు.

మ్యూజియమ్‌ల పునర్వ్యవస్థీకరణ ప్రాధాన్యక్రమంలో మార్పు

న్యూఢిల్లీ, మార్చి 20

కేంద్ర చిత్రవస్తు పరిరక్షణాలయాల సలహా మండలి ఇటీవల నిర్ణయించిన ప్రాధాన్యక్రమాల జాబితాను అనుసరించి, తమ పర్యవేక్షణలో ఉన్న మ్యూజియమ్‌ల పునర్వ్యవస్థీకరణకు, అభివృద్ధికి సంబంధించిన పథకాలను అందజేయవలసిందిగా కోరుతూ కేంద్ర వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాలమంత్రిత్వ శాఖవారు రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని మ్యూజియంల క్యూరేటర్లకు ఒక సర్క్యులరు పంపింది. జాబితాలో పేర్కొన్న అంశాలకు సంబంధించి, సంపరించబడిన ప్రతిపాదనలు పంపవలసిందిగా వారిని కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్న ప్రతి మ్యూజియమ్ వివరాలు వేరుగా పంపవచ్చును. మ్యూజియమ్‌ల అభివృద్ధి పునర్ వ్యవస్థీకరణకోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ ప్రకారం ఆర్థిక సహాయం చేయాలి అనే విషయంలో కూడా కొన్ని మార్పులు జరిగాయి. సవరించిన పథకం ప్రకారం కేంద్ర సలహా మండలి ఆమోదించబడినన్యయంలో నూటికి నూరు వంతుల వరకు గ్రాంట్లు ఇవ్వడానికి నిశ్చయించింది.

ఆర్థిక చిక్కులవల్ల మ్యూజియమ్‌కు అభివృద్ధి పునర్వ్యవస్థీకరణ కోసం చేసిన కేటాయింపు 50లక్షలకు తగ్గించబడింది జాతీయ, రాష్ట్ర మ్యూజియమ్‌లకు, జాతీయ ప్రాధాన్యంగల మ్యూజియమ్‌లకు ప్రాముఖ్యం యివ్వాలనీ, ప్రభుత్వ, ప్రభుత్వేతరమైన మ్యూజియమ్ లన్నింటిని పథకంలో చేర్చాలనీ మండలి సూచించింది. వీటికొక కొత్త ప్రాధాన్యక్రమాన్ని నిర్ణయించింది. సామగ్రి, పరిశోధన, పరిశోధనాలయాలు, లైబ్రరీలు, ప్రచురణలు, చిత్రవస్తువుల సేకరణ, సిబ్బంది, వీటికి ప్రథమ ప్రాధాన్యం యివ్వాలనీ, అత్యవసరంగా భవనాలకు చేయవలసిన మరమ్మతులకు ద్వితీయ ప్రాధాన్యం యివ్వాలనీ సూచించింది ఈ ప్రాధాన్య క్రమాన్ని ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణలో ఉన్న మ్యూజియమ్‌లకు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వాలు పంపుతాయి. యూనివర్శిటీ మ్యూజియమ్‌లు, ప్రైవేటు మ్యూజియమ్‌లు తమ దరఖాస్తులను యెఱాయెఱిగిన మంత్రిత్వ శాఖకు పంపుతాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు వాటిజాబితాలకు ఒక ప్రతిని పంపవలసి ఉంటుంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించడానికి వీలుగా ఏప్రిల్ మధ్యలో కేంద్ర సలహా మండలి శాఖాలకు స్థానాల సంఘం ఈ దరఖాస్తులను పరిశీలిస్తుంది. తమ పథకాలను ఏప్రిల్ 15 లోగా పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది.

కంబోడియాలోని వెండి పెగోడాకు రాష్ట్రపతి బహూకరణ

బుద్ధ గయలోనిరెండు బోధివృక్షం మొక్కలు

కంబోడియా, మార్చి 19

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నేటి సాయంత్రం కంబోడియాలోని సుప్రసిద్ధమైన వెండి పెగోడాను సందర్శించి, గయలోని బోధివృక్షం మొక్కలను రెంటిని బహూకరించటం జరిగింది.

ఒడ్డున బౌద్ధ భిక్షువులు రాష్ట్రపతికి బహూకరించిన మొక్కలను ఎగోడా ప్రాంగణాన స్వీకరించారు.

అనంతరం రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ కంబోడియాలోని ఖ్మేరు భిక్షువులు ఏర్పాటు చేసిన ఒక విందులో ప్రసంగిస్తూ, వారందరు కంబోడియా అభివృద్ధికి శ్రమించి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ కంబోడియా రాజదంపతులకు అతిథిమందిరమైన పనిముట్లు, కాశ్మీరు తివాచీలు మున్నగునవి బహూకరించారు. రాజదంపతులు బుద్ధుని స్వర్ణ విగ్రహాన్ని వెండి పెగోడా సమీపాన రాష్ట్రపతి బహూకరించారు.

సూర్యాపేట పత్తి

సూర్యాపేట, మార్చి 20

ప్రారంభ ధర	35 రూ
ముగింపు ధర	35.14

శ్రీ చౌహాన్‌కు శస్త్ర చికిత్స

బొంబాయి, మార్చి 20

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్‌కు నేడు ఉదయం ఇక్కడ శస్త్ర చికిత్స జరిగినది. శస్త్ర చికిత్స పూర్తి కావటానికి రెండున్నర గంటల సేపు పట్టినది.

ఆపరేషన్ చేయటం కోసం నేటి ఉదయమే ఆయనకు మత్తుమందు ఇవ్వబడినది. నేటి సాయంత్రం నాలుగు గంటలకు ఆయనకు తెలివి వచ్చినది. మూత్రకోశం చెడిపోవటం వల్ల ఆపరేషన్ కొంచెం కష్టంగానే జరిగిందని డాక్టర్లు చెప్పారు. అయితే ఆపరేషన్‌కు శ్రీ చవన్ తట్టుకున్నారని కూడా వారు చెప్పారు.

మ్యూజియమ్‌ల పునర్వ్యవస్థీకరణ ప్రాధాన్యక్రమంలో మార్పు

న్యూఢిల్లీ, మార్చి 20

కేంద్ర చిత్రవస్తు పరిరక్షణాలయాల సలహా మండలి ఇటీవల నిర్ణయించిన ప్రాధాన్యక్రమాల జాబితాను అనుసరించి, తమ పర్యవేక్షణలో ఉన్న మ్యూజియమ్‌ల పునర్వ్యవస్థీకరణకు, అభివృద్ధికి సంబంధించిన పథకాలను అందజేయవలసిందిగా కోరుతూ కేంద్ర వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాలమంత్రిత్వ శాఖవారు రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని మ్యూజియంల క్యూరేటర్లకు ఒక సర్క్యులరు పంపింది. జాబితాలో పేర్కొన్న అంశాలకు సంబంధించి, సంపరించబడిన ప్రతిపాదనలు పంపవలసిందిగా వారిని కోరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్న ప్రతి మ్యూజియమ్ వివరాలు వేరుగా పంపవచ్చును. మ్యూజియమ్‌ల అభివృద్ధి పునర్ వ్యవస్థీకరణకోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ ప్రకారం ఆర్థిక సహాయం చేయాలి అనే విషయంలో కూడా కొన్ని మార్పులు జరిగాయి. సవరించిన పథకం ప్రకారం కేంద్ర సలహా మండలి ఆమోదించబడినన్యయంలో నూటికి నూరు వంతుల వరకు గ్రాంట్లు ఇవ్వడానికి నిశ్చయించింది.

ఆర్థిక చిక్కులవల్ల మ్యూజియమ్‌కు అభివృద్ధి పునర్వ్యవస్థీకరణ కోసం చేసిన కేటాయింపు 50లక్షలకు తగ్గించబడింది జాతీయ, రాష్ట్ర మ్యూజియమ్‌లకు, జాతీయ ప్రాధాన్యంగల మ్యూజియమ్‌లకు ప్రాముఖ్యం యివ్వాలనీ, ప్రభుత్వ, ప్రభుత్వేతరమైన మ్యూజియమ్ లన్నింటిని పథకంలో చేర్చాలనీ మండలి సూచించింది. వీటికొక కొత్త ప్రాధాన్యక్రమాన్ని నిర్ణయించింది. సామగ్రి, పరిశోధన, పరిశోధనాలయాలు, లైబ్రరీలు, ప్రచురణలు, చిత్రవస్తువుల సేకరణ, సిబ్బంది, వీటికి ప్రథమ ప్రాధాన్యం యివ్వాలనీ, అత్యవసరంగా భవనాలకు చేయవలసిన మరమ్మతులకు ద్వితీయ ప్రాధాన్యం యివ్వాలనీ సూచించింది ఈ ప్రాధాన్య క్రమాన్ని ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణలో ఉన్న మ్యూజియమ్‌లకు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వాలు పంపుతాయి. యూనివర్శిటీ మ్యూజియమ్‌లు, ప్రైవేటు మ్యూజియమ్‌లు తమ దరఖాస్తులను యెఱాయెఱిగిన మంత్రిత్వ శాఖకు పంపుతాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు వాటిజాబితాలకు ఒక ప్రతిని పంపవలసి ఉంటుంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించడానికి వీలుగా ఏప్రిల్ మధ్యలో కేంద్ర సలహా మండలి శాఖాలకు స్థానాల సంఘం ఈ దరఖాస్తులను పరిశీలిస్తుంది. తమ పథకాలను ఏప్రిల్ 15 లోగా పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది.

నేషనల్ హాకీ

పంజాబుపై బెంగాల్ జట్టు విజయం

హైదరాబాద్, మార్చి 20

నేడు పంజాబ్ జట్టును ఓడించిన బెంగాల్ జట్టుకు నేషనల్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలో మూడవస్థానం లభించినది.

బెంగాల్ జట్టు మూడు గోల్సు పంజాబ్ ఒకగోలు కొట్టడం జరిగినది.

విద్యుచ్ఛక్తి బోర్డు

(1వ పేజీ తరువాయి)

కల్పింపబడిన గ్రామాలు, నగరాలసంఖ్య మొత్తం 20 మాత్రమేఅని, 1957-58 వరకు అంసంఖ్య 130 వరకుపెరిగిందని, ఈసంవత్సరం, వచ్చేసంవత్సరం మొత్తం మీద మరి 200 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పింపబడతాయని కూడా మంత్రి శ్రీ నరసింగరావుగారు అన్నారు.

విద్యుచ్ఛక్తి విస్తరణపట్టుక్రిందకొన్ని మొత్తాలను మంజూరు చేయవలసిందిగా కోరుతూ, శ్రీ నరసింగరావుగారు రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి పథకాలను గురించి వివులీకరించారు.

నెల్లూర్‌లో మరొక థర్మల్ స్టేషన్

"థర్మల్ పవర్" ద్వారాను, హైడ్రో ఎలెక్ట్రిక్ పవర్ ద్వారాను రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి పథకాలు అమలుకు నుంచి అవకాశాలు లభించినాయని, ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో 8 థర్మల్ స్టేషనలు, తెలంగాణాలో 2 థర్మల్ స్టేషనలు ఉన్నాయని, పై 5 స్టేషన్‌లు కలిసి రాష్ట్రం అంతటికి 81,250 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్నాయని, నెల్లూరులో మరొకథర్మల్ స్టేషన్ నిర్మాణానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఏర్పాట్లు చేయబడినాయని శ్రీ నరసింగరావుగారు వెల్లడి చేశారు.

విద్యుచ్ఛక్తి వాడకంలో పెరుగుదల

అనంతరం విద్యుచ్ఛక్తి వాడకాన్ని గురించి. అవసరాన్ని గురించి ప్రసంగిస్తూ, 1953 అక్టోబరు 1వ తేదీకి 26 వేల కిలోవాట్ల గరిష్ట వాడకం ఉండేదనీ, అది 1956 మార్చి 31వ తేదీకి 88 వేల కిలోవాట్లుగా పెరిగిందని, 1958-59లో ఆ అవసరం 80 వేల కిలోవాట్ల వరకు పెరిగే అవకాశం ఉన్నదని శ్రీ నరసింగరావుగారు తెలియజేశారు. 1959-59 సంవత్సరాంతానికి ఎలెక్ట్రిక్ లైన్ల పొడవు 2 వేల మైళ్ళకు పెరగవచ్చునని భావింపబడుతున్నట్టు కూడా శ్రీ నరసింగరావుగారు అన్నారు.

వ్యవసాయ ప్రయోజనాలకు విద్యుచ్ఛక్తి

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి తెలంగాణాలో గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకం అతి చురుకుగా సాగుతున్నదని, 1957-58 లో వ్యవసాయ ప్రయోజనాల కోసం 60 "కనెక్షన్"లు ఇవ్వబడినవని, ఈ సంవత్సరాంతం లోగా వాటి సంఖ్య 210 వరకు పెరగ వచ్చునని కూడా మంత్రిగారన్నారు

ఈ సంవత్సరం ఆంధ్ర-తెలంగాణా గ్రామీణ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి పథకాల క్రింద ఖర్చు చేయబడిన మొత్తం పై కం206లక్షలరూపాయలని, వచ్చేసంవత్సరంసుమారుగామరో 170లక్షలుఖర్చు చేయబడవచ్చునని శ్రీ నరసింగరావుగారు తెలియపరిచారు.

పథకాలక్రింద ఖర్చు

ఆంధ్రప్రాంతంలో ప్రతి వ్యక్తి 1953లో సగటున 5 యూనిట్లు వాడుకునేవాడని, అది 58 లో 11.5 గా పెరిగినదని, వ్యక్తి సగటువాడకం ఈ సంవత్సరాంతానికి 14.8 గాను, ద్వితీయ ప్రణాళికాంతానికి 20 గాను మారవచ్చునని కూడా మంత్రి నరసింగరావుగారు అన్నారు.

ఇతర రంగాలలో మిగిలిన ధనం కూడా విద్యుచ్ఛక్తి పథకాల విస్తరణ కింద వాడుకోవటం ద్వారా ద్వితీయ ప్రణాళికా కాలంలో ఖర్చు చేయబడే పైకం ఆంధ్ర ప్రాంతానికి 28.90 కోట్లుగాను, తెలంగాణా ప్రాంతానికి 8.41 కోట్లుగాను పెరిగిందని కూడా శ్రీ నరసింగరావుగారు తెలియజేశారు.

విద్యుచ్ఛక్తి ద్వారా ఆదాయం

విద్యుచ్ఛక్తి పథకాల ద్వారా 1958 అక్టోబర్ 1 వ తేదీకి ఆంధ్ర ప్రాంతం నుంచి ప్రభుత్వానికి 80 లక్షలఆదాయం వచ్చినదని, అది 57-58 సంవత్సరంలో 301 లక్షల వరకు పెరిగిందని, ఈ సంవత్సరం 317 లక్షలు, 1959-60 లో 350 లక్షలు తగిలి అవకాశం ఉన్నట్టు భావింప బడుతున్నదని మంత్రి గారన్నారు. తెలంగాణా ప్రాంతం నుంచి 1957-58లో 106 లక్షలు ఆదాయం వచ్చిందని, ఈ సంవత్సరం 128 లక్షలు, 1959-60 ఆఖరుకు 130 లక్షలు రాగలదని అంచనా వేయబడినట్లు కూడా శ్రీ నరసింగరావుగారు అన్నారు.

నెల్లూర్–ఒంగోలు మధ్య 132 కిలోవాట్ల లైన్ నిర్మాణం జరుగుతున్నదని, విశాఖపట్నంలోని కాల్ చెక్కు నూనె శుద్ధి కర్మాగారానికి గరివిడిలో ఉన్న ఫెర్రోమాంగనీస్ ఫ్యాక్టరీకి విద్యుచ్ఛక్తిని సరఫరా చేయటం జరిగిందని కూడా మంత్రిగారు తెలియ చేశారు.

నీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ పథకానికి మొదట 50 లక్షల రూపాయలు మాత్రమే మంజూరు చేయబడినదని, కాని ఆ పథకాన్ని పునః పరిశీలన జరిపి, ప్లానింగ్ కమిషన్ 950 లక్షల రూపాయలు కేటాయించినదని, ఆపథకం 1959-60 లో ప్రారంభించబడి ద్వితీయ ప్రణాళికా కాలంలో చాలవరకు పూర్తి చేయబడే అవకాశం ఉన్నదని శ్రీ నరసింగరావుగారు తెలియజేశారు

1960-61 సంవత్సరానికి ఆంధ్ర ప్రాంతంలో ఏర్పడగలదని భావించే విద్యుచ్ఛక్తి కొరతను తట్టుకొనటానికి పై పథకం వీలున్నంత త్వరలో పూర్తి చేయటం అవసరమని మంత్రిగారన్నారు.

అనంతరం తుంగభద్రా హైడ్రో ఎలెక్ట్రిక్ పథకాన్ని గురించి ముచ్చటిస్తూ, 9000 కిలోవాట్ల శక్తిగల 4 యూనిట్లు నిర్మించే ఏర్పాట్లు జరిగినాయని, వాటిలో రెండు డాం పవర్ హౌస్ వద్ద, రెండు హంపి పవర్ హౌస్ వద్ద నిర్మింపబడగలవని, వాటి కార్యక్రమం చురుకుగా సాగకపోవటానికి కారణం విదేశీ మారక ద్రవ్యం ఇంతవరకు మంజూరు కాకపోవటమేనని, ఈ విషయాన్ని కేంద్రానికి విన్నవించుకోవటం జరిగిందని శ్రీ నరసింగరావుగారు అన్నారు.

చక్రధరపురం వద్ద రైలు ప్రమాదం

17 మందికి గాయాలు

కలకత్తా, మార్చ